ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	విజయవాడ — పోస్టుద్వారా రు. పై.	రు. పై.
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

** ఉదయం **

విజయవాడ
శుక్రవారం
29—12—1978

ANDHRA PATRIKA
Regd. H/ VJ No 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంచిక : 264
పుటలు : 6
వెల : 30 పైసలు

ఆంధ్ర పత్రిక
చందా వివరాలు

	విజయవాడ — పోస్టుద్వారా రు. పై.	రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలకు	28-20	30-00
6 నెలకు	56-40	60-00
12 నెలకు	112-80	120-00

321467

దేశంలో శాంతి, భద్రతలు క్షీణిస్తే కేంద్రం చూస్తూ వూరుకోదు

రాష్ట్ర ప్రభుత్వాలకు జనతా జాతీయ కార్యవర్గం హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 28. శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహించడంలోను, ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలోను ఆంధ్రప్రదేశ్, కర్నాటకలోని కాంగ్రెసు [ఐ] ప్రభుత్వాలు విఫలమైతే కేంద్రంలో వున్న జనతాప్రభుత్వం చూస్తూ వూరుకోదు.

పేడిక్కడ జరిగిన జనతా పార్టీ జాతీయ కార్యవర్గం దేశంలోని రాజకీయ పరిస్థితిని సమీక్షించి చేసిన తీర్మానంలోగల తీవ్ర పదజాలం పై విషయాన్ని వెల్లడిస్తున్నది.

దేశంలో అరాచకాన్ని సృష్టించడంలో నిమగ్నమై వున్న కాంగ్రెసు [ఐ] వన్నాగాలను వమ్ము చేయడానికి రాజకీయ, పరిపాలనా స్థాయిలో కట్టుదిట్టమైన వ్యూహాన్ని తీసుకోడానికి జనతాపార్టీ, దాని ప్రభుత్వాలు మెసకాడబోవని కూడా ఈ తీర్మానంలో స్పష్టంగా సూచించబడింది.

కాంగ్రెసు [ఐ] వన్నాగాలను ఎదుర్కొనడానికి, వమ్ము చేయడానికి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసంగల శక్తులన్నీ ఐక్యం కావాలని జాతీయ కార్యవర్గం ఒక తీర్మానంలో రాజకీయ తీర్మానంలో స్పష్టం చేయబడింది.

ఈ సమావేశంలో శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదని చెప్పారు.

తమిళనాడుకు చెందిన సభ్యులు కూడా అదే విధమైన ఆరోపణలు చేశారు.

తమ రాష్ట్రంలో అన్నా డి. ఎం. కె. ప్రభుత్వం కాంగ్రెసు [ఐ]తో కుమ్మక్కయి పని చేస్తున్నదని, శ్రీమతి గాంధి అరెస్టు తర్వాత దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన దౌర్జన్య చర్యలను తమిళనాడు ముఖ్యమంత్రి ఖండించలేదని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

మహారాష్ట్ర జనతా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. జోషి మాట్లాడుతూ, మహారాష్ట్రలో కాంగ్రెసు ప్రభుత్వం కొనసాగినంత వరకు, శాంతి భద్రతలు అధ్వాన్నం కాదనలేం ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలకు మహారాష్ట్ర తీసిపోదని అన్నారు.

చిక్‌మగళూరు స్థానం ఖాళీ అయినట్లు లోక్‌సభ తీర్మానించాలి : మిశ్రా

న్యూఢిల్లీ, డిసెంబరు 28: శ్రీమతి ఇందిరాగాంధిని లోక్‌సభనుంచి బహిష్కరించిన పర్యవసానంగా చిక్‌మగళూరు స్థానానికి ఖాళీ ఏర్పడిందని లోక్‌సభ ఒక తీర్మానం ద్వారా ప్రకటించాలని తాము చేసిన సూచనను సీనియర్ జనతా సభ్యుడు శ్రీ త్యాగి నందన్ మిశ్రా నేడు పునరుద్ఘాటించారు.

ఈ తీర్మానాన్ని ఆమోదించక పోయినట్లయితే చిక్‌మగళూరు నుంచి మళ్లీ జరిపే ఉపఎన్నిక చెల్లదనీ, దానిని న్యాయస్థానంలో సవాలు చేసినా చేయవచ్చునని ఆయన తెలిపారు.

శ్రీ మిశ్రా పత్రికావిలేఖరులతోమాట్లాడుతూ, ఇది "సంక్లిష్టమైన" వ్యవహారమనీ, ఈ విషయంలో అటార్నీ జనరల్ అభిప్రాయం తెలుసుకోవాలనీ అన్నారు.

—:o:—

కాంగ్రెసు 94వ వ్యవస్థాపక దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : భారత జాతీయ కాంగ్రెసు నేడు తన 94 వవ్వ స్థాపక దినోత్సవం జరుపుకున్నది.

కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ డి. కె. [illegible], ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు తులసీదాస్, కె. సి. పంత్, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యాలయంలో జరిగిన సభలో దేశ రాయకీయాలలో పార్టీ నిర్వహించవలసి ఉన్న ముఖ్యపాత్రను వివరించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ తన పనిమీద జలంధర్ వెళారు.

28వ తేదీన సిబ్బందిసమ్మె మూలంగా నిర్మానుష్యంగా ఉన్న విజయవాడ స్టేట్‌బ్యాంకు

దేశవ్యాప్తంగా 5½ లక్షల మంది బ్యాంక్ సిబ్బంది సమ్మె

న్యూఢిల్లీ, డిసెంబరు 28 1973లో కుదుర్చుకున్న వేతనాల ఒప్పందాన్ని సవరించాలన్న తమ కోరికకు మద్దతుగా 5 5 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు రెండు రోజుల సమ్మెను ఈ ఉదయం ప్రారంభించడంతో దేశ వ్యాప్తంగా నేడు బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ స్తంభించి పోయాయి.

రిజర్వు బ్యాంక్, స్టేట్‌బ్యాంక్, జాతీయం చేయబడిన, చేయబడని బ్యాంకులు విదేశీ బ్యాంకులు, సహకార బ్యాంకులసిబ్బంది దేశంలోని వివిధ ప్రాంతాలలోని తమ కార్యాలయాలముందు బయటకు వచ్చి పూరేగింపులు జరిపారు

సమ్మె పూర్తిగా జరిగినట్లు, ఆర్థిక వ్యవస్థ యావత్తు స్తంభించి పోయినట్లు తమకు అందిన వార్తలు తెల్పుతున్నాయని అఖిలభారతబ్యాంకు ఉద్యోగులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాత్‌కర్ చెప్పారు.

బ్యాంకుల సిబ్బంది నేడు జరిపిన సమ్మెవల్ల రు. 2700 కోట్లకు పైగా డబ్బు [illegible] ధించిన లావాదేవీలు దెబ్బతిని ఉండాలని శ్రీ ప్రభాత్‌కర్ అంచనావేశారు దేశంలో నిత్యం క్లియరింగ్ హౌస్ లావాదేవీలు రు. 1200 కోట్ల మేరకు ఉంటాయనీ, బిల్లులు మార్చుకొనడం లాంటి చెల్లింపులు రు. 1500 కోట్ల మేరకు జరుగుతాయనీ ఆయన వివరించారు.

డిసెంబరు 30 వ తేదీ తరువాత వీటి ఒక పరిష్కారం కుదరగలదన్న ఆశాభావాన్ని శ్రీ ప్రభాత్‌కర్ వ్యక్తం చేశారు. రేపు సాయంత్రం రాజధానినగరానికి తిరిగి వస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్‌ను కలుసుకోవాలని కూడా ఆయన అనుకుంటున్నారు

న్యూఢిల్లీలో బ్యాంకుల సిబ్బంది ఎదురు విధులకు హాజరు కాలేదు. బ్యాంకులలో లావాదేవీలన్నీ స్తంభించి పోయాయి. ఉద్యోగులు ఉదయంపెద్దపూరేగింపుజరిపారు న్యూఢిల్లీలో ఎల్. ఐ. సి. (గ్రౌండ్స్) నుంచి పూరేగింపు ఆరంభమై సమ్మర్థంగా ఉండే కానాట్‌ప్లేస్, పార్లమెంటు వీధిగుండా వెళ్లింది. అక్కడ సిబ్బంది నాయకులు పూరేగింపులో పాల్గొన్న వారినుద్దేశించి ప్రసంగాలు చేశారు.

బొంబాయి

బొంబాయిలో, బ్యాంకింగ్ కార్యకలాపాలు వాణిజ్య కార్యకమాన్నీ స్తంభించాయి. నగరంలోని 40 వేల మంది బ్యాంకుసిబ్బంది ఉదయం సమ్మె ప్రారంభించారు.

కరువుభత్యాన్ని జీవవ్యయ సూచితో సంబంధం లేకుండా చేసినందుకు ఆనమ్మతిగా, ఇతర కోర్కెలను కూడా సాధించుకునేందుకు ఈ సమ్మె ప్రారంభించబడింది.

బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఇండియన్ నేషనల్ బ్యాంకు ఉద్యమాల కాంగ్రెస్ సమిష్టిగా సమ్మెకు పిలుపునిచ్చాయి. నిన్న బ్యాంకు సిబ్బంది నాయకులను ప్రభుత్వానికి జరిగిన సంప్రదింపులు విఫలమైనాయి.సిబ్బంది కోర్కెల పరిశీలనకు మరి కొంత వ్యవధి ఇవ్వాలని కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ చేసిన విజ్ఞప్తిని సిబ్బంది నాయకులు ఒప్పుకోలేదు.

అ.భా. బ్యాంక్‌ఎంప్లాయిస్ అసోసియేషన్, నేషనల్‌బ్యాంక్‌ఎంప్లాయిస్ కాంగ్రెస్‌లతాలూకు 5 వేల మంది సిబ్బంది, దక్షిణ బొంబాయిలోని చార్జిగేట్‌వద్ద ఉన్న ఇండియన్ బ్యాంకుల అసోసియేషన్ కార్యాలయం వద్దకు పూరేగింపు వెళ్లారు.

స్టేట్‌బ్యాంకు, రిజర్వుబ్యాంకు సిబ్బంది కూడా ఇందులో పాల్గొన్నారు.

తమిళనాడు

మద్రాసు, డిసెంబరు 28 : తమిళనాడులో సహకార బ్యాంకులు మినహా మిగతా అన్ని బ్యాంకులలోని సిబ్బంది నేడు సమ్మెలో పాల్గొన్నారు. 35 వేల సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొన్నారు.

సమ్మె పూర్తిగా జరిగిందని, బ్యాంకింగ్ లావాదేవీలు స్తంభించి పోయాయని తమిళనాడు బ్యాంకు సిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్. సింపత్ చెప్పారు.

2500 బ్యాంకు బ్రాంచీలు నేడు రాష్ట్రంలో పని చెయ్యలేదు.

కొంత మంది బ్యాంకు ఉద్యోగులు కోర్టు ముందు యూనియన్ బ్యాంకు ముందు ప్రదర్శన జరిపారు.

శ్రీమతి గాంధి నేడే హైదరాబాద్ రాక

హైదరాబాదు, డిసెంబరు 28: ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి డిసెంబరు 29వ యిక్కడకువస్తారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న రాత్రి యిక్కడపత్రికా విలేఖరులకు తెలియజేశారు. ఆమె రాష్ట్రంలో రెండు రోజులు ఉంటారు.

శ్రీమతిగాంధి ఎన్నికల ప్రచార కార్యక్రమం ఖరారు చేయడానికి నిన్నఉదయం ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి నిన్నరాత్రి తిరిగివచ్చారు.

సికిందరాబాద్‌లో లోక్‌సభ నియోజక వర్గంలోని అన్ని శాసనసభా విభాగాలను,సిద్దిపేట నియోజకవర్గంలోని ఒక శాసనసభా విభాగాన్ని శ్రీమతిగాంధి సందర్శిస్తారని, డిసెంబరు 31వ ఆమె హెలికాప్టర్‌లో సత్తుపల్లి శాసనసభా నియోజకవర్గానికి వెడతారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఇక్కడ ఇత్తెహాదుల్ ముసలమాన్ ప్రధాన కార్యాలయమైన దారుస్సలామ్‌లో జరిగే బహిరంగ సభలో శ్రీమతిగాంధి ప్రసంగిస్తారు. ఇందిరాకాంగ్రెసు అభ్యర్థులను బలపరుస్తున్న మజ్లిస్ ఆమెకు యిక్కడ పౌరసత్కారసభ ఏర్పాటు చేస్తున్నది.

జనవరి 1వ తేదీ ఉదయం శ్రీమతి గాంధి తిరుపతిమీదుగా మద్రాసు వెడతారని ముఖ్యమంత్రి తెలిపారు.

జనతా జాతీయ కార్యవర్గం సూచనపై

చరణ్‌సింగ్‌తో చంద్రశేఖర్ చర్చలు: సద్దుచెప్పి సమావేశానికి రప్పించే కృషి

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : రేపు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి హాజరు కావలసిందిగా పట్టుబట్టడానికి ప్రయత్నించేందుకు జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నేటి రాత్రి మాజీ దేశీయాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను, ఆయన మద్దతుదారులను కలుసుకొన్నారు.

ఇందు నిమిత్తం శ్రీ చరణ్‌సింగ్‌ను, ఆయన మద్దతుదారులను పార్టీ అధ్యక్షుడు కలుసుకోవాలని కార్యవర్గం ఇంతకు ముందు నిర్ణయించింది.

శ్రీ చంద్రశేఖర్ శ్రీ చరణ్‌సింగ్ ప్రభృతులను కలుసుకొన్నప్పుడు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయీ, జనతా పార్టీ మహారాష్ట్ర విభాగం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి కూడా హాజరయ్యారు.

శ్రీ వాజపేయీ, శ్రీ జోషిలను వెంటబెట్టుకుని శ్రీ చంద్రశేఖర్ మాజీ దేశీయాంగ మంత్రి నివాసానికి వచ్చినప్పుడు, శ్రీ చరణ్‌సింగ్ తన మద్దతుదారులతో అప్పటికే రెండుగంటలపైగా రాజకీయ చర్చలు కొనసాగిస్తున్నారు.

పార్టీ పెద్దలకు బహిష్కరించాలని, తాము నిర్ణయించుకున్నట్లు ప్రకటించిన శ్రీ చరణ్‌సింగ్, ఆయన మద్దతుదారులు నేడు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానికి హాజరు కాలేదు.

నేటి కార్యవర్గ సమావేశానికి గైర్హాజరైన వారిలో శ్రీ రాజనారాయణ్, శ్రీ రబీరాయ్, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఉన్నారు

శ్రీ చరణ్‌సింగ్‌తో 75 నిముషాలసేపు చర్చలు జరిపిన అనంతరం శ్రీ చంద్రశేఖర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ కార్యవర్గం భావాలను శ్రీ చరణ్‌సింగ్‌కు, ఆయన మద్దతుదారులకు తెలియజేశామన్నారు.

మాజీ దేశీయాంగ మంత్రి, ఆయన మద్దతుదారులు కార్యవర్గం అభిప్రాయాలతో ఏకీభవించి, నేటి సమావేశానికి హాజరు కాగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ చరణ్‌సింగ్‌వర్గం తరపున శ్రీ ఎస్. ఎన్ మిశ్రా మాట్లాడుతూ తమలో తాము సమాలోచనలు జరుపుకుని ఈ రాత్రి ఒక నిర్ణయానికి రాగలమన్నారు.

రెండు రోజులపాటు ఒకగే జాతీయ నిర్వాహక వర్గం సమావేశం నేటి ఉదయం ప్రారంభమయింది.

సమావేశానికి హాజరు కావలసిందిగా దేశీయాంగ మాజీమంత్రిని కోరడానికి పార్టీఅధ్యక్షుని పంపాలన్నసూచనపట్ల విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ వాజపేయీ చేశారు పార్టీలో ప్రస్తుత పరిస్థితి గురించి తమ (శ్రీ చరణ్‌సింగ్) అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి శ్రీ చరణ్‌సింగ్‌ను ఒప్పించాలని, ఆయన అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ సమావేశానికివస్తే ఉద్రిక్త ఉత్పన్నం కావచ్చునని ఒక సభ్యుడుఅనగా పార్టీ సమస్యలను చర్చించడానికి జాతీయ కార్యనిర్వాహక వర్గం సరయిన వేదిక అని శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు. శ్రీ చరణ్‌సింగ్ ఎవరి పేరూ ప్రస్తావించక, ఆరోపణలు చేయబడిన వారు సమాధానం చెప్పుకోవడం సరియైనదని, ఆయన చెప్పారు.

పార్టీ అధ్యక్షుడు తమ ప్రారంభ ప్రసంగం పూర్తి చేయగానే ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. జాతీయ కార్యనిర్వాహక వర్గం నిర్ణీత పద్ధతిలో యాంశాలను చేపట్టే ముందు చరణ్‌సింగ్ సమస్యను చర్చించాలని కోరుతూ పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు తాము వ్రాసిన లేఖను గురించి శ్రీమతి మృణాల్‌గోరే ప్రస్తావించారు.

శ్రీ చరణ్‌సింగ్, ఆయన మద్దతుదార్లతో పాంచరిపైన క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కొందరు ప్రముఖ సభ్యులు కోరినందున కూడా వారు కార్యనిర్వాహకవర్గ సమావేశానికి హాజరు కావడంలేదని కనిపిస్తున్నది.

పార్టీ పునర్వ్యవస్థీకరణ జరిగితేతాము వ్యవహరించవలసిన ప్రణాళిక సమస్యలను తాము కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ప్రస్తావిస్తామని సమావేశం ఎజెండాకు ఎర్పడ్డం ప్రకటించడానికి రెండు గంటల ముందు శ్రీ రాజనారాయణ్ విలేకరులకు బి. ఎల్. డి. నాయకులు అని ఉన్నారు.

శ్రీ చరణ్‌సింగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని శ్రీ సి. బి. గుప్తా గౌరవ ప్రకటనను శ్రీ చంద్రశేఖర్ తమ వ్యాఖ్యల ప్రసంగంలో ప్రస్తావించారు ఆ ప్రకటన శ్రీ గుప్తా వారు ఒంటరివారేనని అనుకున్నారు.

శ్రీ సి. బి. గుప్తా వెంటనే తాము ప్రకటన ఏమీ చేయలేదని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన రైతు ప్రదర్శనలో ప్రసంగంపై తమ అభిప్రాయాన్ని విలేకరులు అడగ్గా తాము ఆ విషయం అన్నామని ఆయన పేర్కొన్నారు

శ్రీ చరణ్‌సింగ్ గురించి తాము చేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ, పార్టీలో ఇతరులెందరికన్నా తనకు శ్రీ చరణ్‌గురించి ఎక్కువ తెలుసునని ఆయన అన్నారు.

రైతుల ప్రదర్శనలో పాల్గొన్నవారు కొందరు తమ [illegible]పై దాడి చేసినప్పుడు వారు [illegible]ఏమీ అనలేదని శ్రీ రామ్‌ధన్ అన్నారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

ప్రాంతీయదురభిమానాలకు దూరంగా చరిత్ర గ్రంథాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 : సర్వమానవ చరిత్రను సరియైన దృక్పథంలో సమగ్రంగా వ్రాయాలనీ, దేశ సమైక్యతకు దోహదంచేసే విధంగాను, ప్రాంతీయ దురభిమానాలను తొలగించుకుంటూను, చరిత్ర గ్రంథాలు వుండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ సంజీవి చెన్నారెడ్డి నేటి ఉదయం ఇక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలోని టాగూర్ ఆడిటోరియంలో 39 వ భారత ఇతిహాస)చరిత్ర) కాంగ్రెసు మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ విజ్ఞప్తి చేశారు.

చరిత్రకారులు తమ వ్యక్తిగత అభిమానాలను అనుసరించి చరిత్ర గ్రంథాలు వ్రాస్తున్నారు డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొంటూ ఈ పద్ధతి తగదనీ, పూర్వతరాల చరిత్రలో వ్యక్తిగత పేరూరు ప్రాధాన్యత ఇవ్వడంలో సరైన పద్ధతి అవలంబించడం వల్ల ఆరాధన పుట్టకుండా అపహాస్యమవుతున్నాయనీ, ఆనాటి పోరాటాలు, ఆర్థిక, రాజకీయ విషయాలను చరిత్రలో స్థానం వుండాలని కోరారు. ఈ విషయంలోనే ఇతిహాస కాంగ్రెసు ప్రముఖ

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రంలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఉప ఎన్నికల నిర్వహణ: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 28 : రాష్ట్రంలో లోక్‌సభ, శాసన సభలకు జరిగే ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా న్యాయంగా జరిపించడమనేది ముఖ్యమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి, ఆల్ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ మధ్య జరిగిన చర్చలో వెల్లడించారు.

ఎన్నికల్లో పోటీ చేసిన వెంటనే ఎమర్జెన్సీ ఎత్తివేయడం ప్రకటించడానికి రెండు గంటల ముందు శ్రీ రాజనారాయణ్ ఏర్పరుచుకొన్న విలేకరుల సమావేశంలో ఎన్నికల ప్రచారం జరగడంలేదని పోటీలో వున్న ప్రతిపక్షాలు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారం సజావుగా జరగడంలేదని ఎన్నికల ప్రధాన అధికారి కూడా

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము, సిద్ధిపేట

టెండరు ప్రకటన No (S 117/78-79 1505 తేది 23-12-78

పి.డబ్ల్యు.డి (ఆర్ & బి) జిల్లా పరిషత్ రిజిష్ట్రార్ అయిన కాంట్రాక్టర్లనుండి ఈ క్రింద కనపరచిన పనులకుగాను సీల్డు టెండర్లు తేది 16—1—1979 సాయంత్రము 4గం. వరకు అందునట్లుగా కోరుచున్నాము. టెండరు అదే రోజు సాయంత్రం 4—30ని. లకు సిద్ధిపేట మార్కెటుకమిటి కార్యదర్శిగారిచే తెరువబడును.

క్ర. సం.	పని వివరము	అంచనా విలువ	కాంట్రాక్టు కరారు నిబంధన	ధరావత్తు	కాంట్రాక్టు పద్ధతి	టెండర్ షెడ్యూళ్ళు అమ్మే తేదీలు	కాంట్రాక్టు తరగతి
1.	మార్కెట్ కమిటీ భవన నిర్మాణము. మార్కెట్ యార్డ్ సిద్ధిపేట.	రు. 87000	4 నెలలు	రు. 2175	కె2	రు. 25	సి.తరగతి లేక పై తరగతి

టెండరు షెడ్యూలుతేది 3—1—79 నుండి 11—1—1979 వరకు కార్యాలయం పనివేళలు సమయములో ఖరీదు చెల్లించి పొందవచ్చును. ఇతరవివరములు సిద్ధిపేట మార్కెటు కార్యాలయము నుండి పొందవచ్చును.

(సం.) మహమ్మద్ రఫతుల్లా ఖాన్స్,
కార్యదర్శి,
మార్కెటు కమిటి, సిద్ధిపేట.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

కావలెను

ఇ. టి. ఐ మరియు వైట్‌కమర్ సర్టిఫికేట్సు (APSEB) కలిగి, రెండు సంవత్సరములు అనుభవము గలవారు, విజయవాడలో పనిచేయుటకు వెంటనే కావలెను. అర్హతలు, అనుభవము మొ. పూర్తి వివరములతోను, కోరుతున్న జీతము తెలియజేస్తూ దరఖాస్తులను పోస్టుబాక్స్ నెం.417, విజయవాడ—520002కు 4—1—79తోపునంపవలెను.

బహిరంగ వేలము

దేవరాజ్ కాంతిలాల్ చౌదరి, 177, బజారు వీధి, తిరుపతి LC No. CGR 7, పిరి వద్ద మన్న వాయిదాపోయిన కుదువ సొమ్ము తిరుపతి నెం. 177 బజారు వీధి వద్ద 20—1—1979న తేది ఉదయం 10 గంటల నుండి వేలం చేయబడును.

పి. బాబుప్రసాద్,
ప్రభుత్వం అనుమతించిన వేలందారు
జయశ్రీ బిల్డింగ్స్ ఎ.జి.వోస్ కాలనీ
కె. టి. రోడ్డు, తిరుపతి.

శ్రీమతి గాంధీని ఖాండ్వానుంచి పోటీ చేయమనండి చూద్దాము: శ్రీ వాజ్‌పేయీ సవాలు

పూనె, డిసెంబరు 28 : మొరార్జీదేశాయి సంబంధమైన ప్రతిపంపుటలోనూ ఆర్. ఎస్. ఎస్ కూడా ఇదివరకటి జనసంఘంకూడా ప్రమేయం ఉందని ఇందిరాకాంగ్రెసువారుచేస్తున్న ఆరోపణ, 1980లో జరిగే ద్విసార్షిక ఎన్నికలలో రాజ్యసభలోపోజారిపోనీ పక్షాన్ని సంపాదించే ప్రయత్నంలోరాజకీయాలను వీధులోకి లాగే ఎత్తుగడలలో భాగమాత్రమేనని, శ్రీ వాజపేయీ విమర్శించారు.

అటువంటి ఎత్తుగడవలన ఇందిరా కాంగ్రెసుకు ప్రయోజనం కలిగి అవకాశం ఏమీ కనపడదనీ, రాజ్యసభలో ఎలాగూ ఆ పార్టీమైనారిటీ వర్గంగా తయారుకాకుండుటయాయం అనీ, ఆయన ప్రకటించారు.

శ్రీ వాజపేయీ గతరాత్రిఇక్కడ ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగించారు.

చిక్కమగళూరునుంచి తిరిగి ఎన్నిక కావటానికి కాంగ్రెసు(ఐ)అభ్యర్థురాలు శ్రీమతి గాంధి నిర్ణయించినందుకుఆమెను విమర్శిస్తూ శ్రీ వాజపేయీ, 'ఆమె ఉత్తరప్రదేశ్ అభిమాన పుత్రికనీ, గుజరాత్ గాదిలి కోడలనీ, డంబాలు పల్కుతూ వుంటారుగదా మరి ఉత్తరాది రాష్ట్రాల నుంచి పోటీ చేయటానికి ఆమె ఎందుకు భయపడుతున్నారు'. అని శ్రీ వాజపేయీ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా నుంచి ఆమెను పోటీ చేయమనండి చూస్తాను, అక్కడ ఆమె, రుచి పరాజయం ఎదుర్కొనటం నిశ్చయం అని శ్రీ వాజపేయీ పేర్కొన్నారు

కాంగ్రెసుపై వ్యవహారంపై తనకి మెజారిటీ ఉందిగదా అని రాజ్యసభలో కార్యకలాపాలు సాగకుండా నిరోధించే ఇందిరాకాంగ్రెసు ఇదివరకే శ్రీ వాజపేయీ నిస్మయం వ్యక్తంచేస్తూ, శ్రీ సంజయ్‌గాంధిపై ఆరోపణలను పురస్కరించుకొని, జనతాపార్టీ కూడా అడ్డుపడితిగా, లోక్‌సభ కార్యకలాపాలు సాగనీయకుండా చేస్తే ఏమీకాగాదని, హెచ్చరించారు

ఈ నాటి పరిపాలకులు పండిత జవహర్‌లాల్ నెహ్రూ పేరును, ఆయన విధానాలనూ, చెడగొడుతున్నారనే విమర్శను ఖండిస్తూ, ఈ పని చేసింది, "శ్రీ సంజయ్‌గాంధి తల్లి" అని స్పష్టంగా చేశారు.

దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రేరేపించి అమలు చేయటానికి శ్రీమతి గాంధి పార్లమెంటు ఉన్నతాధికారాన్ని దుపయోగించుకొన్నారు.

పోరు అమాయిక ప్రజలను జైలులో పెట్టారు న్యాయ నిర్వహణలోను లంచగొండితనం నిర్వీర్యం చేశారు. కాని ఇప్పుడు ఆ పనిని తప్పుడాలు ఆమెను శిక్షించటానికి జనతాపార్టీ ప్రయత్నం పార్లమెంటుకు గల ఆ ఉన్నత అధికారాన్నే ఉపయోగించినందుకు ఆమెతప్పుపడుతున్నారు.కాబట్టి శ్రీమతి గాంధి చేసే ఆరోపణలు, వాటి విషయమై ఆమె కనవాదనవినిపించే హక్కు న్యాయం ఆమెకు లేవు అని శ్రీ వాజపేయీ పేర్కొన్నారు.

ప్రమతిగాంధి విదేశీ పర్యటనలో భారత్ మంచిపేరును చెడగొట్టడానికి ఆ పర్యటనను ఉపయోగించుకొన్నారు అని ఆయన విచారం వ్యక్తంచేసి, తాము ప్రతిపక్షంలో వుండగా ఎన్నడూ విదేశాలలోయిక్కడికుళ్లను కడిగి పెట్టటానికి పూనుకోలేదు అని శ్రీ వాజపేయీ పేర్కొన్నారు.

నేరస్థులకు కుంం, మతం అనేది ఏమీ వర్తింప చేయరాదని తమ అభిప్రాయం అనీ, వారి గురించి, న్యాయచట్టాలు ప్రకారంగా వ్యవహరించాలని, జనతాపార్టీ అభిప్రాయమనీ, శ్రీ వాజపేయీ తెలియజేశారు.

లైంగిక వైపరీత్యంతో 32 దారుణ హత్యలు

చికాగో, డిసెంబరు 28: ఏడు సంవత్సరాలలోపే రకరకాలుగా ఆస్తి పరులుగా విపరీత స్వభావుడైన 36 ఏళ్ళ యువకుడు చార్లీబాండీగేస్ అనే యువకుడు ఇంటి ఆవరణలో పోలీసులు త్రవ్వి కుళ్లిపోయి, పెడ చుట్టూ తాళ్ళతో కట్టబడి, నోళ్లలో అండర్‌వేర్‌లు క్రుక్కి వున్న శవాలను వెలికి తీస్తున్నారు.

ఈ నగరం శివారులో వున్న గేస్ యింటి ఆవరణ నుంచి యింతవరకు హత్య చేయబడిన 15 మంది యువకుల శవాలను తాము వెలికి తీసినట్లు పోలీసులు గత రాత్రి తెలిపారు. గేసు బిల్డింగ్ కంట్రాక్టరు.

పాట్నీగా వుండే ఇరుకు మొగంకలిగిన గేసే, పొరుగు ఇండ్లలోని పిల్లలను వశీంచటానికి హాస్యగాని వేషం వేసుకుంటూ వుంటాడట. ఎంతో ఉదారంగా పార్టీలు ఇచ్చి పత్రికలో పనిషిగా పేరు పడిన గేసే, అమెరికా చరిత్రలోనే అత్యంత దారుణమైన లైంగిక పేర పూర్వకమైన హంతకులలో ఒకనిగా మారటం అయింది.

శుక్రవారంనాడు ఇతడు అరెస్టు చేయబడ్డాడు. మూడు సంవత్సరాలలో తాను 32 మంది యువకులపై పైశాచికమైన అత్యాచారం గావించి, వారిని గొంతు పిసికి ఉరిదీసి చంపి పోయినట్లు అతడు పోలీసులతో తాను చేసిన పని బయటపెట్టాడు

వారిలో 26 మందిని షికాగోకు వాయువ్యంగా వున్న శివారు, వారిజలోని ఒక బంగళా ఆవరణలో పాతిపెట్టానని కూడా అతడు చెప్పాడు.

ఈ పేళ త్రవ్వకాలలో ఇంకా ఎక్కువ మృత దేహాలు కనుగొనగలమని గట్టి నమ్మకం కలిగిందని పోలీసులు పేర్కొన్నారు. చిన్న వెలికి తీసినవి అర్కంగి శవాలు ఈ అర్కంగు పాతులలో ముగ్గురికి మెడ చుట్టూ తాళ్ళు బిగించబడి వున్నవి. మిగిలిన వారి నోళ్ళలో అండర్‌వేర్‌లు క్రుక్కబడి వున్నవి. కొన్ని శవాలు ఒకదానిపై ఒకటిగా పెట్టబడినట్లు కనపడింది.

హత్య చేయబడిన 16 వ యువకుని కళేబరం దగ్గరలోని ఒక నదిలో తేలుతూ కనిపించింది. అతనికి నోటిలో అండర్ వేర్ క్రుక్కబడి వున్నది.

మిగతా మృత దేహాలను దగ్గర పరస్పులలోను, పదులలోను, ఆడుపుల లోనూ పడవేసినట్లు గేసే చెప్పాడని పోలీసులు తెలిపారు.

రాష్ట్రపతి ఉద్ఘాటన
ప్రజల కొనుగోలు శక్తి పెంపొందడానికి భారీ ఎత్తున వ్యవసాయ పరిశ్రమలు

భువనేశ్వర్, డిశంబరు 28 : ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందించడానికి వ్యవసాయ పరిశ్రమల భారీయెత్తున పెంపొందింపవలసిన అవసరాన్ని రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు వివరించారు

ఆహారధాన్యాల విషయంలో కొంత మిగులుబాటు ఉంటే అది మనం వినియోగించుకోవలసినంతగా వినియోగించుకోక పోవడం వల్లనేనని రాష్ట్రపతి అన్నారు. లక్షలాది మంది రోజుకు రెండు పూటల భోజనానికి నోచుకోనివారు ఉన్నారు. పెరుగుతున్న మన జనాభాకు ఆహారం సమకూర్చడానికి మనం యిప్పుడు పండిస్తున్న దానికంటే ఎక్కువ పండించాలని రాష్ట్రపతి కోరారు.

రెండవ ప్రాజెక్టు రెండవ దశకు శంఖస్థాపన చేసిన సందర్భంలో రాష్ట్రపతి ప్రసంగించారు. తెందరాన్ జిల్లా బరాజ్ ప్రాజెక్టు ఇది. 233 4 కోట్ల వ్యయం కాగలదని అంచనా. ఈ ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షల ఎకరాలకు ఇరిగేషను సౌకర్యం సమకూరుతుంది.

జనహర్‌లాల్ నెహ్రూ తదితర నాయకుల సేవలను స్మరిస్తూ శ్రీ సంజీవరెడ్డి జోహారులు అర్పించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సుస్థిరమైన పునాది వేశాము. పెక్కు బహుళార్థ సాధక బృహత్తర నదీ ప్రాజెక్టులు నిర్మించాము. అవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.

వాతావరణ వైపరీత్యాల పండి మన వ్యవసాయానికి చాలవరకు విముక్తి లభించింది. కేవలం ఈనాడు మనకు సరిపడినంత పండించడం మాత్రమే కాదు స్నేహ దేశాలకు కొద్దిగా ఎగుమతి కూడా చేస్తున్నామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగరు ప్రాజెక్టుతో తమకు గల సంబంధమును ప్రస్తావించారు. నేడు ఆ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కే కాదు యావద్భారత దేశానికి గర్వ కారణమన్నారు. ఆనకట్ట నిర్మాణం పూర్తి అయినదనీ, కాలువలు — పవర్‌హౌసులు పూర్తి కావలసి ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టు నీటివల్ల మరుభూములు సస్యశ్యామలంగా తయారయ్యాయన్నారు.

వ్యవ ప్రజల జీవన పరిస్థితి మెరుగు పరచడానికి పనియాలనే కృతనిశ్చయం మనకు ఉండాలి. పరిశ్రమల నెలకొల్పడం నిత్యకృత్యం కావాలి. పరిశ్రమల నెలకొల్పడం సత్యరం కావాలి. పన పంట భూముల పండి సిద్ధమైనంత ఎక్కువ ఆహారపదార్థాలు పండించాలి.

పరదల నివారణ, మురుగు పారుదల ఒకేసారి రాష్ట్ర ముఖ్య సమస్యగా శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఉప్పు జలాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకొనవలసిన అవసరం ఉంది కాలువలను ఆధునికంగా రూపొందించుకోవాలి. ఎక్కువ ఇరిగేషన్ పరుపాయాలు సమకూరే విధంగా నూడాలి అని రాష్ట్రపతి హితవు చెప్పారు.

పరద నివారణకు—జల విద్యుత్ ఉత్పాదనకు రేంగాలి డాంను తలపెట్టాము. ఈ ప్రాజెక్టు ఆర్థికంగా మరింత ఆకర్షణీయంగా ఉండడానికి 4 24 లక్షల హెక్టారుల సాగును కూడా చేర్చారు.

ప్రాజెక్టు వల్ల యిబ్బంది పాలయే వారి విషయంలో రాష్ట్రప్రభుత్వం ఉదార వైఖరి అవలంబించగలదన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తపరిచారు.

రాష్ట్రంలో బ్యాంకు సిబ్బంది సమ్మె

[1 వ పేజి తరువాయి]

ఆంధ్ర బ్యాంకుల సిబ్బంది సమ్మె చేస్తున్నారు.

భీమవరం

భీమవరంలోని బ్యాంకు సిబ్బంది సమ్మె చేశారు. 200 మంది సిబ్బంది యీ సమ్మెలో పాల్గొన్నారు. పూర్తిగా పనిజరిపారు. రేపు బ్యాంకు అధికారులు కూడా సమ్మె చేయనున్నారు.

విజయవాడలో

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, డిశంబరు 28 : బ్యాంకు సిబ్బంది రెండురోజుల సమ్మె ప్రారంభమయింది.

డి. ఏ విషయమై యూనిటీమాన్యంలో జరిగిన చర్చలు ఫలప్రదం కాకపోవడంలో ఏ. ఐ. బి. ఇ. ఎ., ఐ. ఎన్. బి. ఇ ఏ. లు యిచ్చిన పిలుపు మనసరించి, పట్టణంలోని దాదాపు 80 బ్రాంచీలకు చెందిన 1500 మంది సిబ్బంది నేడు తమ తమ కార్యాలయాల ఎదుట నినాదాలు చేసి, తరువాత పాత బస్తీలోని స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు చేరి ప్రదర్శనలు జరిపారు. అనంతరం పూర్తిగా పనిజరిపారు

సూపరువైజరీ సిబ్బంది కూడా ప్రదర్శనలు జరిగే సమయంలో కార్యాలయాల బయటకు వచ్చివేశారు. పట్టణంలో ఒక రోజు సిబ్బంది సమ్మె మూలంగా రెండు మూడు కోట్ల రూపాయల లావాదేవీలకు అంతరాయం కలుగుతుందని అంచనా.

స్థానిక కార్యాచరణ సమితి కన్వీనర్లు శ్రీ ఇ. ప్రభాకర్, శ్రీ ఇ. వాసుదేవరావు ప్రభృతులు ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.

ఆలిండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంకు ఆఫీసర్సు ఆర్గనైజేషన్స్ పిలుపు మనసరించి ఆఫీసర్లు రేపు [29వ] సిబ్బందితోపాటు సమ్మె చేస్తారు.

గుంటూరులో

గుంటూరు, డిశంబరు 28 : నేడు గుంటూరులోని వాణిజ్య బ్యాంకుల పనివారలు —ఆఫీసర్లు కానివారు — విజయవంతంగా సమ్మె చేశారంతో పట్టణంలో బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి జాతీయం చేయబడ్డ బ్యాంకులలో దాదాపు అన్నీ పూర్తిగా మూసివేశారు. జాతీయం చేయబడిన బ్యాంకులలో ఆఫీసర్లు మాత్రం ఉన్నారు.

చీరాల

చీరాల, డిసెంబరు 28: ఈ పట్టణంలోని వివిధ బ్యాంకులకు చెందిన 103 మంది ఉద్యోగులు నేడు సమ్మె జరిపారు. [స్వ వి]

పాలకొల్లు

పాలకొల్లు, డిసెంబరు 28: స్టేట్ బ్యాంకు సహా అన్ని బ్యాంకులకు చెందిన సుమారు 200 మంది ఉద్యోగులు నేడు సమ్మె జరిపారు. బ్యాంకు లావాదేవీలన్నీ స్తంభించి పోయాయి. శ్రీయుతులు ఆర్. వీరయ్య, ఎస్. నాయుడు నాయకత్వాన ప్రదర్శన జరిగింది. శ్రీ కె. భాస్కరరావు నాయకత్వాన నరసాపురంలో కూడా ప్రదర్శన జరిగింది. [స్వ.వి]

అమలాపురం

అమలాపురం, డిసెంబరు 28. అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘాల పిలుపు మనుసరించి, రాష్ట్రంలోని బ్యాంకుల సిబ్బంది నేడు సమ్మె జరిపారు. సమ్మె మూటికి సూచనగా పాల్గొని విజయవంతం అయిందని ఎస్. బి. వి సిబ్బంది జోనల్ కార్యదర్శి శ్రీ డి. ఎస్ ఎస్. రాజు, స్థానిక కార్యదర్శి శ్రీ వి. ఎస్. శాస్త్రి, సమన్వయ సంఘ కార్యదర్శి శ్రీ డి. ఎస్. ఎస్. మూర్తి తెలియజేశారు. [స్వ వి]

సర్పవరంలో

సర్పవరం, డిసెంబరు 28. చేపక్కడ బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీకి చెందిన సభ్యులందరూ సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకు ల ఎదుట ప్రదర్శన జరిపారు. సమ్మె పూర్తి గా విజయవంతమైంది. [స్వ.వి]

కాకినాడలో

కాకినాడ, డిసెంబరు 28: ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ కాంగ్రెస్ అల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు రెండు రోజుల సమ్మె చేయవలసిందిగా యిచ్చిన పిలుపును పురస్కరించుకుని నగరంలోని 18 బ్యాంకులకు చెందిన 450 మంది ఉద్యోగులు తమ కోర్కెలను అమలు పరచవలసిగా కోరుతూ నేడు సమ్మె జరిపారు. దీని వలన ఆయా బ్యాంకులలో కార్యక్రమాలు నిలచి పోయాయి. అయితే విజయబ్యాంకు ఉద్యోగులు మరి యొక్క అసోసియేషనుకు చెందుట వలన వారు ఈ సమ్మెలో పాల్గొనలేదు. ఆ బ్యాంకు కార్యకలాపాలు యథావిధిగా సాగినవి

1978 లో ఆర్థిక వ్యవస్థలో మిశ్రమ ధోరణులు

బొంబాయి, డిశంబరు 28 : 1978లో భారత ఆర్థిక వ్యవస్థలో కొన్ని విధాలుగా మెరుగుదల, మరికొన్ని రంగాలలో లభిస్తున్న నేగం తగ్గటం కూడా జరిగినట్లు కనపడుతుంది అధ్యయనవిషయాలలో ఆర్థిక పరిస్థితి మెరుగుగానే ఉండవచ్చునని ఇప్పటి స్థితిని బట్టి చెప్పగల అవకాశం ఉంది.

ప్రభుత్వరంగం ఏజన్సీలద్వారా ఆహార ధాన్యాల నిల్వలు చెప్పబడినంత మేరకు పెరిగినవి. సుమారు 170 లక్షల టన్నులు బఫర్‌స్టాక్ నవంబరు 30వ తేదీనాటికి, రు 4938కోట్లు విదేశీమారక ద్రవ్యం నిల్వలు పెరుగుదినుపుకి డబ్బు సరఫరా చాలా ఎక్కువ అయినప్పటికీ, కొన్ని లత్వవసర వినియోగ వస్తువుల సమ్మయ పెరుగుదల నిర్వహించటంవలన అత్యవసర వస్తువుల ధరలు, సహేతుకమైన స్థాయిలో అదుపు చేయటం జరిగింది. ప్రధానమైన ముడిసరుకుల సమ్మయ, దిగుమతులు ద్వారాను, దేశంలోనే కూడా పెరుగుదల ఎదురయినట్టు ద్వారా పెరుగుదల అయింది 1978—79లో దిగుమతుల్లోనూ 126 మిలియన్ టన్నుల మేరకు సమకూరే అవకాశం సాధించినట్లు లెక్కవేయబడుతుంది. ఎంతో విదేశీమారకం పెరిగి స్వల్పంగా అయినా ఎక్కువే ఎంతో పెరిగి 125 6 మిలియన్ టన్నుల అయింది

అయితే [illegible] మెరుగుదల అనకపోయినా [illegible] అవకాశాలు [illegible] (అల్పపు మెట్టపు ఆంశాలు) ఇంకా మిగిలి వున్నాయి

1978 ప్రథమార్థంలో పారిశ్రామిక ఉత్పత్తి మందకొడిగా సాగింది పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యం 10 శాతంగా నిర్దేశించటం జరగ్గా 5 శాతం మాత్రమే ఉత్పత్తి జరిగింది. నిర్మాణపరిశ్రమ కొరత, స్థితిస్థాపకతలు తక్కువగా నిస్తేజత నివియోగం, కార్మిక సమస్యలు ఎక్కువ కావటం, యివన్నీ పెరుగుదలకు ఆటంకంగా నిలిచేశాయి.

1978—79 ప్రథమార్థంలో వాణిజ్యంలో ప్రగతిమార్గమైన వ్యవహారాలు రు 600 కోట్లు వుండటం కడచిన సంవత్సరం మారితే 1978లో కూడా, దిగుమతులు 17 శాతం మేరకు హెచ్చుకావటం, యిది కొంత ఆందోళనకరమైన అంశాలుగానున్నాయి.

పెట్టుబడి కార్యకలాపాలు మొత్తంమీద మందకొడిగా సాగాయి చమురు ఉత్పత్తిదేశాలు క్రూడ్‌ఆయిల్ ధరలను 10 శాతం పెంచటం వలన వస్తోసంపత్తులకు దిగుమతి బిల్లు రు 200 కోట్లు ఎక్కువ అవుతుంది దీనికితోడు ప్రపంచ వ్యాప్తమైన ద్రవ్యోల్బణం దుష్ఫలితాలు కూడా, ఆర్థిక పరిస్థితిపై ప్రభావం కల్గిస్తుంటాయి.

పారిశ్రామిక ఉత్పత్తి 1978 సంవత్సరంలో మొదటి రెండు చతుర్థ భాగాలలో (అనగా మొదటి6 నెలలు) సగటున మీద పారిశ్రామిక ఉత్పత్తి 5 శాతం పెరిగింది లక్ష్యం పెట్టుకొనబడిన 10 శాతం ఉత్పత్తి పెరిగిన పక్షంలో, 1977 తరువాత [illegible] సగటు సుమారు 15 శాతం ఎక్కువ ఉత్పత్తి జరిగేది.

ఫ్రాన్స్‌చే చైనాకు 2 అణు కర్మాగారాల విక్రయం: అమెరికా సమ్మతి

న్యూఢిల్లీ, డిశంబరు 28 : చైనాకు ఫ్రాన్స్ రెండు అణు కర్మాగారాలను విక్రయించడానికి కార్టర్ ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఇప్పుడు ప్రకటించింది.

బదరాయించబడిన సంకేతిక పరిజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకు మినహాయించడం గురించి అందిన హామీల ఆధారంగా అమెరికా ప్రభుత్వం, కాంగ్రెస్‌తో ఫ్రాన్స్ లావాదేవీలను వ్యతిరేకించబోనని ప్రకటించినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

ప్రస్తుతమున్నవి రెండు కర్మాగారాలు అమెరికా కనీసపక్ష సహాయం ప్రాతిపదికగా తయారయినవి గనుక ఫ్రాంచీ ప్రభుత్వం అమెరికా సమ్మతి కోరింది.

రహస్యాన్ని పంచడం లేదా పోయిన్ సమాచారం గురించిన సమాచారాలు యిక డబ్బాయి రక్షణకు ఆమోదనీయ కాదూపూర్ కర్మాగారానికి అణు యింధనం ఎగుమతి కొనసాగిస్తామని భారత్ విషయంలో అమెరికా చెబుతున్నది. అంటే అణు విద్యుచ్ఛక్తికి సంబంధించి ప్రస్తుత పథకాలు, భవిష్యత్ పథకాలపై అంతర్జాతీయతని ఆనిధి భారత్ అంగీకరించవలసి ఉంటుంది

అమెరికా నిర్ణయంపై వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం అధికారులు ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

భారత ఇతిహాస కాంగ్రెసు

[1 వ పేజి తరువాయి]

పాత్రను వహించవలసి వున్నదంటూ, స్వతంత్రం తర్వాత దేశ చరిత్రను వ్రాయించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకొన్నాయనీ, కానీ ఈ పని సమర్థవంతంగా సాగడంలేదనీ ఆయన అన్నారు.

మన చరిత్ర గ్రంథాలు, పుస్తకాలు సమైక్యతా భావాన్ని పెంపొందించాలంటూ దేశ చరిత్రలో దక్షిణాది ప్రాంతాన్ని విస్మరిస్తున్నారని హెచ్చరించారు. ఉత్తరాది వారికి గంగా, యమునా నదుల విషయాలేగాని, గోదావరి, కృష్ణా, కావేరి నదుల విషయాలు తెలియవన్నారు.

మానవ జీవితంలో చరిత్ర ప్రాధాన్యతను పేర్కొంటూ, చరిత్ర పాఠులలో ఆత్మ విశ్వాసాన్ని కలుగజేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. చరిత్రలో మానవతా దృక్పథం ముఖ్యమంటూ పూర్వ చరిత్రను, వర్తమాన చరిత్రను సమన్వయం చేయవలసి వున్నదన్నారు.

విశ్వవిద్యాలయాలలోని నేటి పరిస్థితిని వివరిస్తూ, అక్కడి చదువు జీవితానికి విధంగానూ ఉపయోగపడడం లేదన్నారు.

ఈ మహాసభకు ప్రతినిధులుగా సోవియట్ యూనియన్, అమెరికా, ఫ్రాన్సు, హంగరీ, బ్రిటన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాల నుంచి, దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి దాదాపు బదువందల మంది హాజరయ్యారు

విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామ్, రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి, దేవాదాయ, పురావస్తుశాఖల మంత్రి శ్రీ వీర మాచనేని వెంకట నారాయణ హాజరయ్యారు కాంగ్రెసు ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్. ఎస్. శర్మ మాట్లాడుతూ ఈ మహాసభకు ప్రొఫెసర్ ఎస్. గోపాలన్ గత ఏడాది భువనేశ్వర్‌లో జరిగిన కాంగ్రెసు కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు.

మాజీ కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ శ్రీ గోపాలన్‌ను పరిచయంచేస్తూ ఇప్పుడు ఆయన భారత ప్రభుత్వానికి విదేశ వ్యవహారాల శాఖ చారిత్రక విభాగం డైరక్టరుగా వున్నారనీ, నెహ్రూ సంపుటాలు పని పూర్తి చేశారనీ, యునెస్కోలో సభ్యులనీ చెప్పారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ జి. రామిరెడ్డి స్వాగతోపన్యాసం యిస్తూ మన చరిత్రలో వర్తమాన చరిత్రకు ఇవ్వవలసినంత ప్రాధాన్యత ఇవ్వడంలేదనీ, దీని వల్ల భావితరాలవారు దెబ్బతింటారనీ అన్నారు రచయిత పేర్కొను మానవ చరిత్ర గ్రంథాలను చదవవలసి వస్తున్నదనీ, చరిత్ర వ్రాయడంలో రంగుటేడాలను విడవాలనీ ఆయన చెప్పారు.

మన దేశ చరిత్రను వ్రాసిన విదేశీయులు పక్షపాత బుద్ధితో వ్యవహరించారన్నారు.

తొలుత శ్రీమతి లక్ష్మీరెడ్డి ప్రార్థన చేశారు. విశ్వవిద్యాలయం చరిత్రా విభాగం ప్రొఫెసరు, కాంగ్రెసు స్థానిక కార్యదర్శి శ్రీమతి పరోజినీ వందన సమర్పణ చేశారు.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, కేంద్ర ద్యామంత్రి శ్రీ పి. సి. చందర్ ప్రభృతులు పంపిన సందేశాలను శ్రీ కె. ఇస్రాయిల్ చదివారు.

— — —:o:— —

బౌమిదీస్ అంత్యక్రియలకు రామచంద్రన్ హాజరు

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : రేపు అల్జీరియాలో అధ్యక్షుడు శ్రీ ఒవుమిదీస్ అంత్యక్రియలకు భారతదేశం తరపున ఇంధనశాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ హాజరు అవుతారు.

అల్జీర్స్‌లోని భారత రాయబారి శ్రీ కె. ఎస్ రాజా, విదేశీ వ్యవహారాలశాఖ అధికారి ఒకరు అయన వెంట ఉంటారు.

శ్రీ రామచంద్రన్ నేడు అల్జీర్స్‌కు బయలు దేరివెళ్లారు.

—:o:—

తిరువేంద్రం, డిశంబరు 28: కేరళలో 20 వేల మంది బ్యాంకు సిబ్బంది కోర్కెల సాధనకు నేడు రెండు రోజులు సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకు లావాదేవీలు ఏవీ సాగలేదు.

తంతి సూపర్‌వేస్ టెలిఫోన్ నెం.1085

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారుల & భవనముల శాఖ

సవరణ నోటీసు

No 11422 D2 76 Dt 26.12.78

చిట్ టెండరు నోటీసునంబరు 22 78—79 తేది 15—12—78 నకు గాను సవరణ.

పైన ఉదహరించిన టెండరు నోటీసు ప్రకారము 23—1—79 తేదీలో క్రింద కనపరచిన పనికి టెండరు తీసికొనుట నిలిపి వేయడమైనది.

టెండరు నోటీసు నెం 22/78-79
తేది 15 12-78

మదరాసు — కలకత్తా రోడ్డు మైలు 118/0 నుండి 136/0 వరకు వెడల్పు చేయుట మరియు బలపరచుట— పడ్‌నర్కు కి మీ. 190 350 నుండి 191 20వరకు వెడల్పు చేయుట మరియు తారువేయుట.

సూపరింటెండింగు ఇంజినీర్,
రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫోన్ నెంబరు: 863. **తంతి: సూపర్ వేస్-రోడ్స్‌బిల్డ్సు**

ప్రజాపనుల విభాగము - రహదార్లు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయం, కర్నూలు

చిట్ టెండరు నోటీసు నెం 23/78-79 తేది 16-12-78.

ఈ దిగువ కనపరచిన పనులకు అమ్మకం కంట్రాక్టు పద్ధతి పైన సూపరింటెండింగ్ ఇంజనీరు రహదార్ల భవనముల శాఖ 'బి' క్యాంపు కర్నూలు వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖలో తదనుగుణమయిన తరగతులలో నమోదు చేయించుకోవలసిన కాంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి, క్రింద 8వ కాలములో కనపరచిన కంట్రాక్టర్ల నుండి 30—1—79వ తారీఖున సాయంత్రము 3—00 గంటల వరకు (హిందూదేశ కాలమానము ప్రకారము) తీసుకొనబడును. అదే రోజున 3—30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే గాని, వారి అనుమతి పొందినవారిచేతగాని తెరువబడును.

| క్ర. సం. | పని పేరు | ప్రథమధరావత్తు సొమ్ము: వరావా(లేక) డిమాండు డ్రాఫ్టుద్వారా | బ్యాంకుగ్యారంటీ ద్వారా అగ్రిమెంటు వ్రాయు సమయమున | ధరావత్తు సొమ్ము చెల్లించవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వివరములు | టెండరు షెడ్యూల్సు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా | పని పూర్తి చేయుటకు నిర్ణయ కాలము | పనికి టెండరు పెట్టుటకు అర్హులయిన కంట్రా

శ్రీమతి గాంధీకి శిక్షపై అంటూలే వ్యాఖ్య

'బహిష్కరణ చర్యకు అర్థం సభ్యత్వం రద్దుకావడం కాదు'

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : రాష్ట్రపతి ఆదేశాలు లేకుండా పార్లమెంటు బహిష్కరించజాలదని అంటూలే పార్టీ భావిస్తున్నదని ఈ పక్షపు వివరణ చేయడానికి న్యాయవాదులు, రచయితలు, మేధావులు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అంటూలే తెలిపారు.

శ్రీమతి గాంధీ పార్లమెంటుకు రాస్తూ కుండా చేయడానికి పాక్కుల సమస్యను జనతాపార్టీ ఒక ఆయుధంగా ఉపయోగించిందని, అదే పేరుతో వేరొకరు శిక్షించడానికి కూడా దీన్ని ఆయుధంగా ఉపయోగించిందని ప్రజలకు తెలియజెప్పడానికి తమ పార్టీ ప్రదర్శనలను, పాద యాత్రలను నిర్వహించగలదని ఆయన చెప్పారు.

ఇప్పటికే పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే రోజుల్లో ప్రదర్శనలు జరుపుతామని కేంద్రంలోను, రాష్ట్రాలలోను పార్టీ ప్రభుత్వాలు భారీగా నష్టపోయిన ప్రజలకు చెప్పడానికి ప్రదర్శనలను, పాదయాత్రలను నిర్వహించాలని ఆయన చెప్పారు.

జనతా ప్రభుత్వం పెట్రోల్, ఎల్. పి. జి. ధరలను చేయకుండా ఉన్నప్పటికీ ఇప్పుడు ధరలు పెరిగాయి కూడా అన్నారు.

శ్రీమతి గాంధీపై చర్యకు నిరసనగా లుడిపిలజరిగిన ఉద్యమంలో అనుపులు భాగస్వాములు, గాయపడినవారి కుటుంబాలను, గాయపడినవారి కార్యవర్గం సానుభూతి తెలిపింది.

జనతా పార్టీకి విచ్ఛిన్న పరిణామం : సంబూద్రిహాద్

[illegible] మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ [illegible] ఇక్కడ ప్రారంభ [illegible] 4 [illegible] మంది నేత్రదానం [illegible] 45 [illegible] ఎజర్పాటు [illegible] [ప్రెసిడియం] ఎన్నుకోబడింది. [illegible] ప్రముఖులు ప్రమోద్ దాస్‌గుప్తా, [illegible] సూర్జిత్, మోటూరు హనుమంతరావు, ఇ. పి. ఎలమరన్, శ్రీమతి [illegible] కాంగ్రేస్‌కు

పేద, మధ్యతరగతి, వామపక్షాలు, ప్రజాతంత్రవాదులు సమైక్యతను సంబంధించిన సమస్యలపై చర్చించడానికి ఈ సమావేశం [illegible] ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వి. [illegible] సంబూద్రిపాద చెప్పారు.

సంబూద్రిపాద ఇంకా ఇలా చెప్పారు

"జనతా, కాంగ్రెసు, సి. పి. ఐ. రాజకీయాలు అధ్వాన్నపుపుతున్నాయి. అందుకే మార్క్సిస్టు పార్టీ శీఘ్రంగా ప్రగతిపథంలో అడుగులు వేస్తున్నాయి. ఎంతో కొంచెమైనా మా పార్టీ పెద్దదవుతుంది.

రైతుల, కార్మికుల, అన్ని ప్రగతిశీల, ప్రజా తంత్ర శక్తుల ఐక్యతాక్రమం ఇప్పటికే ప్రారంభమైంది.

వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత అంటే ఎన్నికల ప్రయోజనంకోసం రాజకీయ పార్టీలు ఒకచోట చేరడంకాదు. అయినా అటువంటి రాజకీయ అవగాహనకు గల ప్రాముఖ్యాన్ని మా పార్టీ తక్కువ అంచనా వేయడం లేదు.

జనతా కాంగ్రెసు పార్టీలు మవులికంగా ఒకే స్వభావం కలవి. ఇందిరా కాంగ్రెసు ప్రజాస్వామ్యానికి అతి పెద్ద ఏకైక ప్రమాదంగా వున్నది.

జనతా పార్టీ దాదాపు విచ్ఛిన్నమయ్యే దశలో వున్నది. ఆ పార్టీలో సమన్వయం మచేది లేదు.

కాంగ్రెసు చీలిపోయివున్నది ఇందిరా కాంగ్రెసు, ఆ పార్టీ విడుంత ఎదురు దాడి కార్యక్రమంలో వున్నది. శ్రీమతి గాంధి పార్లమెంటు అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు."

విశాఖ గ్రామీణ బ్యాంకు చేరు 8 కోట్ల మేరకు పరపతి సౌకర్యం

[స్వకీయ విలేఖరి]

విశాఖపట్నం, డిసెంబరు 28 : విశాఖ గ్రామీణ బ్యాంకువారు రు. 8.03 కోట్ల మేరకు ఋణాలు అందజేశారని బ్యాంకు ఛైర్మన్ శ్రీ బి. రామచంద్రరావు చెప్పారు. ఈ బ్యాంకును 1976 నవంబరు 30న నెలకొల్పారు. 1977లో 2.53 లక్షల నికర లాభం సమకూర్చుకుంది. ఈ సంవత్సరం యీ బ్యాంకు నాలుగు లక్షల లాభం సమకూర్చుకోగలదని భావిస్తున్నారు. అన్ని ఖర్చులు కూడా పోను బ్యాంకు లాభంలో పయనిస్తున్నది.

బ్యాంకువారు రిజర్వు బ్యాంకు నుంచి రు. 3.59 కోట్లు రిఫైనాన్స్‌గా కోరారు. అయితే 1979 జూన్ ఆఖరయ్యే సహకార సంవత్సరానికి రు. 1.50 కోట్లు మాత్రమే పరిమితిగా రిజర్వు బ్యాంకు నిర్ణయించింది. ఆ యాభై శాతం పరిమితిని వాడుకోవడం జరిగింది.

స్టేట్ బ్యాంకువారు రు. 2.51 కోట్ల మేరకు అనుమతి యిచ్చారు. అందులో రు. 2.34 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు.

ఈ బ్యాంకువారు 88814 మంది డిపాజిటర్ల నుంచి రు. 3.75 కోట్ల మేరకు డిపాజిటులు సమకూర్చారు.

ఇంతవరకు జ్యాంకు వారు 91438 మందికి రు. 8.03 కోట్లు బ్యాంకు ఋణాలు లిచ్చింది.

19016 మంది వ్యవసాయదారులకు పంటల ఋణాలు, 29272 మంది టరస్ ఋణాలు, 1100 మంది వృత్తిదారులకు 30926 పరిశ్రమలకు ఋణాలు యిచ్చారు.

గుంటూరులో బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 28 : నిబంధనల మేరకు మాత్రమే పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగులు 27వ తేదీన ఇక్కడ తమకు చెందని రెండు బ్యాంకులలో ప్రవేశించి ప్రదర్శనలు జరిపినందువల్ల ఆ రెండు బ్యాంకులలోనే కాక పట్టణంలోని మరికొన్ని యితర బ్యాంకులలో కూడా రెండు గంటల సేపు పని నిలిచిపోయింది.

ఒక బ్యాంకులో శ్రీ రామచంద్రమూర్తి అనే కార్యకర్తలు సాలూరుకు బదిలీ చేయడం పట్ల, ఇంకొక బ్యాంకులో గుమాస్తా పనిని ఆఫీసరు చేయడం పట్ల నిరసనగా ఈ ప్రదర్శనలు జరిగినవని ప్రదర్శకుల కోర్కెలను యాజమాన్యులు అంగీకరించారని కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ సి. సూర్యనారాయణ తెలిపారు.

కడిపికొండలో బరోడా బాంకు

హనుమకొండ, డిసెంబరు 28 : వరంగల్ జిల్లా కడిపికొండలో బాంక్‌ఆఫ్ బరోడా శాఖ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ కలెక్టరు శ్రీ ఎన్ రాయ్, జిల్లాలో వ్యవసాయ రంగానికి పరపతి సదుపాయాలు కల్పిస్తున్నందుకు బాంకు వారిని అభినందించారు.

ఖేతాన్
అధికంగా అమ్మబడుటకు కారణం ?
5 యేండ్ల వూచీ
నమ్మకమునకు నిదర్శనము
ఖేతాన్
పంకాలకు పంకా
1/KF/759 TEL

మద్రాసు, తౌజండ్ లైట్స్‌లో తౌజండ్ డిజైన్స్
సంక్రాంతి పండుగకు మీ క్రొత్త వస్త్రములకు విస్తృతి, ఎన్నిక చేసుకోండి. 1978 ఎప్పటి డిజైన్లు, పాలియస్టర్, సెరికాటన్ పర్లింగ్స్, సూటింగ్స్, దోవతులు, రంగురంగుల, అచ్చోడుకరమైన పాప్‌వా యిల్స్, పుల్‌బాయిల్స్, పాలియస్టర్ చీరలు, యింకా పిల్లలకు అధునాతనమైన వలురకముల పరికిజీలు, బ్లౌజుగుడ్డలు, 2 × 2, 2 × 1 ఇట్టలలభించును
ఫోన్: 86498 Unitex
మవుంట్ రోడ్‌లో ఏకైక మహత్‌రాజ్ అధికృత షోరూమ్
138, అన్నాశాలై, తౌజండ్ లైట్స్, మద్రాసు—600006

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నూతన సంవత్సర కానుకలు
అందాల రంగుల కేకులు శుభాకాంక్షలు చెప్పే కేకులు.
బహుమతి ఇచ్చే నవరంగీ బేకరి వారి కేక్‌లు
రుచికరంగా - అత్యంత ఆధునికంగా - ఆరోగ్యకరంగా తయారైన అపురూపమైన కేకులు
అవే నవరంగ్ కేక్‌లు
నేడే దయచేయండి
నవరంగ్ బేకరి
గవర్నరుపేట, విజయవాడ—2.
ఫోన్ : 77296, 76908
ఆశాభంగం కలగకుండా దయచేసి మీ ఆర్డర్లను ముందుగా బుక్‌చేసుకోండి.

హైదరాబాద్ టెలిఫోన్స్
టెలిఫోన్ డైరెక్టరీ ప్రచురణకు టెండర్లు
1979 నుండి ప్రారంభమగు హైదరాబాద్ టెలిఫోన్ డైరెక్టరీ యిష్యూ యొక్క రెండు (2) యిష్యూలకు 6 పాయింట్ లైట్ ఫేస్ టైపులో సుమారు 325 నుండి 350 పేజీలు గలిగివుండి రంగీ మనదగు తెలుపు డైరెక్టరీని ప్రచురించుగల సామర్థ్యముగలిగి రిజిస్టర్డ్ అప్రింటింగ్ సంస్థల్లోనుండు లేదా ఇతరముఖ్యమైన ప్రభుత్వశాఖలయందుగాని ప్రింటరు గా రిజిస్టరైన ప్రింటర్స్‌నుండి ప్రింటు చేయు సామర్థ్యం గలిగి ప్రభుత్వ శాఖలయందు రిజిస్టరు కాబడని పేరుగల ప్రింటర్స్‌నుండి సీలుచేసిన టెండర్లు జనరల్ మానేజర్, టెలిఫోన్స్, టెలిఫోన్‌భవన్, సైఫాబాద్, హైదరాబాద్—500033 వారిచే సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.
సాధారణంగా నదరన్ రీజియన్ అనగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రములయందుమాత్రమే ముద్రణ యంత్రములుగల ప్రింటర్లు మాత్రమే పరిశీలింపబడుదురు. అయినప్పటికి యితర ప్రింటర్లయొక్క టెండర్లు పరిశీలింపబడుటకు అవకాశం లేకపోలేదు.
సుమారు 60000 టెలిఫోన్ డైరెక్టరీల ప్రతులను ప్రింటుచేసి, బయండుచేసి 30 రోజులలో అందజేయగల సామర్థ్యంగల ప్రింటర్లు మాత్రమే టెండర్లు వేయవలెను.
అవసరమైన యితర వివరములుగల టెండరు ఫారములు అకౌంట్సు ఆఫీసర్ (కమ్) జనరల్ మానేజర్, టెలిఫోన్స్ వారి కార్యాలయము, సైఫాబాద్, హైదరాబాద్—500033 వారి పేర్లకు 10 రూ (తిరిగి వాపసు యబడదు) క్రాసు చెసిన పోస్టలు ఆర్డరుద్వారా చెల్లించి పై బాబూరావు, డివిజనల్ ఇంజనీరు (టెలిఫోన్స్), ఎస్ ఎస్ ఎక్స్, జనరల్ మానేజర్, టెలిఫోన్స్ వారి కార్యాలయము, టెలిఫోన్ భవన్, సైఫాబాద్, హైదరాబాద్—500033 వారినుండి పొందవచ్చును. టెండర్లు తేదీ 16.1.1979 నాడు మ. 2 గం. వరకు అందుకొనబడి, అదే రోజు మ. 3 గం. కు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు సమక్షంలో తెరువబడును
davp 711(348)/78

ఇండియన్ బ్యాంక్ మీ ఆదాయాభివృద్ధికి సహాయపడు విధానం

హరిజనులు యెల్లప్పుడు తమకు కావలసినంత తోడు కానగల నుయ్యి

ఇండియన్ బ్యాంక్ యీమధ్యకూడ యెండిపోని నుయ్యి—తమిళనాడు నందలి మదురై మరియు ఉత్తర ఆర్కాట్ జిల్లాలలో 2700 హరిజనులు జీవించుటకుగాను, వారికి ఒక పద్ధతిని రూపొందించుటకు మరియు వారి తమంతట తాము అభివృద్ధి పొందుటకు ఇండియన్ బ్యాంక్ సహాయపడింది వీరు పాడిపశువుల పెంపకము చేపట్టుటకై సహాయపడుటకు ఇండియన్ బ్యాంక్ వీరికి ఋణసహాయంచేసింది. వీరు వెంటనే పాలసహకార సొసైటీలను యేర్పాటు చేసికొని, తమవద్దగల పాలను తమిళనాడు డయరీ డెవలప్‌మెంటుకార్పొరేషన్‌వారికి విక్రయించిరి. ఇండియన్ బ్యాంక్ యిట్టి 27 సొసైటీలకు రు. 36.93 లక్షల రుణసహాయ మిచ్చి, వారు తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసికొనుటకుసహాయపడింది.

ఇండియన్ బ్యాంక్ ఒక ప్రత్యేక వర్గానికి చెందినవారికి సకాలంలో సహాయపడుతుంది అనుటకు యిది మరొక ఉదాహరణ. నిజమే. ఇండియన్ బ్యాంక్ చేరాదిప్రజలకు — వారు హరిజనులైనా, గిరి జనులైనా, లేక విడుదలైన పాతజైదీలైనా—తమ జీవనోపాధి పొందుటకు సహాయపడింది.

మనదేశం మొత్తం మీదగల తన 739 బ్రాంచీల ద్వారా ప్రజలు తమ ఆదాయమును అభివృద్ధి పర్చుకొనుటకై ఇండియన్ బ్యాంక్ నిరంతరం సహాయపడుతూనేవుంది.

ఇండియన్ బ్యాంక్
మీ సుఖసమృద్ధికి సహకారి.
(హెడ్ ఆఫీసు 31 నార్త్ టిప్పు రోడ్ మద్రాస్—600 001
48/031/TEL

ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురుచూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి బహుమతి రకం టీ గింజలను మేళవించి చిక్కని కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ. నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి. మార్కెట్‌లో సాధారణ టీ కన్నా ఖరీదు, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వస్తుంది.

గంటల పంచాంగం

శ్రీకాలయుక్త నామసంవత్సర శిశిరఋతౌ మార్గశిరమాసే కృష్ణపక్షే

1978వ సం. డిసెంబరు 29 శుక్రవారం శుక్ర: బ అమావాస్య రా 1.6, మూల రా. 11.45, వర్జ్యం: 9.32 మొదలు 10.57 వరకు.

1978వ సం. డిసెంబరు 30, శనివారం. ఇని: పు. పాడ్యమి రా. 9 30 పూ. షా. రా. 8 54, వర్జ్యం: వ. 8.13 మొదలు 9.37 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

1938 - 1972

ఆంధ్రపత్రిక

ఓటులేయని యొవరించిన
వరవర యుత్రియమునవ మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
వరాయణము వరమధర్మపథములకెల్లన్
(సుభాషితము

శ్రీకాలయుక్త నామసంవత్సర శిశిరఋతౌ మార్గశిరమాసే శుక్రవారం

ఆర్థిక పరిస్థితి

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గురించి ఎన్నో రకాల వ్యాఖ్యలు వెలువడుతున్నాయి. లభ్యం అయ్యే సమాచారాన్నిబట్టి కొన్ని రంగాలలో ఆశాజనకంగా ఉండే అభివృద్ధి జరిగితే మరికొన్నిటిలో నిరాశాజనకమయిన పరిణామాలు కనిపిస్తున్నాయి.

అన్నిటికన్నా ముఖ్యమయిన అంశం ఆహారధాన్యాల నిలువలకి సంబంధించినది. పంట బాగా ఉంది. నిలువలు 170 లక్షల టన్నులదాకా ఉన్నాయి దరలు కూడా 1977 నవంబరు నుంచి 1978 నవంబరు దాకా గడిచిన 12 నెలలలో టోకు ధరలసూచిక 1.7 శాతం (రెండు కన్నా తక్కువ) ఉండేటట్లు చూడగలిగారు. ధాన్యం, నార, నూనె గింజలు, భూగర్భ జనిత వాయు ఇంధనం మొదలయిన వాటి నిలువలు పడ్డాయి పప్పు దినుసులు పెరిగాయి. ఇంధనం, విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ కనెక్షన్ నూనెల వెలలు కూడా పెరిగాయి. ఖండసారి, బెల్లం, పంచదార, వంట నూనెల ధరలు పడ్డాయి. కొన్ని వస్తువులు, ఉక్కు-ఇనుము వెలలు బాగా తగ్గాయి.

పారిశ్రామికోత్పత్తిని గురించి చాలా చర్చ జరుగుతోంది. ఇది బాగా క్షీణించినదని అందరూ అంటున్నారు. 1977—78 లో మొదటి తొమ్మిది నెలలలో పారిశ్రామికోత్పత్తి తగ్గింది. ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్యకాలంలో అభివృద్ధి 4.3 శాతం (అయిదు కన్నా తక్కువ) ఉంటే ఈ సంవత్సరం అది 7.4 (ఎనిమిదికన్నా తక్కువ) ఉండవచ్చునని అశిస్తున్నారు. ఉత్పత్తి పడటానికి పారిశ్రామిక అశాంతి మాత్రమే కాక వరదల ఫలితంగా ఏర్పడిన ముడి వరుకు కొరతలు కూడా కారణం అని నిపుణులు అంటున్నారు.

విదేశీ ద్రవ్య నిధుల విషయంలో కొంత అయోమయం ఏర్పడినట్లు తోస్తుంది దిగుమతులు అధికంఅయి ఎగుమతులు అశించినంతగా పెరగకపోవటంతో విదేశ మారకం పరిస్థితి అందోళనకరంగానే ఉంది ఇది ఇలాగ ఉండగా కంపెనీ షేరుల వెలలు గట్టిగా నిలవటం వాటాలు లేదా షేరులు కొనేవారివైఖరిధైర్యంగా ఉన్నట్లు నిరూపిస్తూంది.

ఆహార ధాన్యాలని ఎగుమతి చెయ్యాలన్న సూచన ఒకటి ఉంది. ఇటువంటి వర్య ధాన్యాల ధరలని పెంచి కొందరికి హర్షం కలిగిస్తే వినిమయదారులకి అసంతృప్తి కలిగించవచ్చు. ఏది ఏమయినప్పటికి భారత దేశం ఆర్థికపరిస్థితి వ్యవసాయాన్నిబట్టి మాత్రమే ఎక్కువ తక్కువలని మాపిస్తూ ఉంటుందన్న యదార్థాన్ని మరిచిపోకూడదు

అగ్నిగుండాల రాగి గనులు

2

మన రెండవ ప్రయత్నం తమిళనాడు నీలగిరి, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలోని ఇటువంటి ప్రాజెక్టులలో తలపెట్టిన పథకం పనులు ప్రచారికి, వాటిమీద ఆధారపడ్డ ప్రజలకు వాటిని మరింత లభివృద్ధి పరచడానికి కృషిచేస్తున్నారు. ఈ ఎత్తిపోత పథకాలు పట్టిణాలు, పల్లెలలోని ముగ్గురు ప్రాజెక్టులకు లోపల వ్యాధులకు లోగిలి, దేవ్రతిస్తున్నాయి. పట్టిణాలు, పల్లె ప్రాజెక్టులకు జనలలో నివేజలు పట్టణాదినారు అయితే దీని అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని లక్షించాలి.

ఈ ప్రాజెక్టులు భాగమైన, ఎల్లగొండ, దూకొండ, గనులలో కూడా మరిన పనే జరిపించవలసిన అవసరం ఎంతైనా యున్నది. ఈ రెండు గనులలో ఇంతకు ముందు జరిపిన లోపభూయిష్ట సైన్ సర్వే ఎలన, ఖనిజ నిక్షేపాలు. ఇక్కడ కూడా సుమారు ఏడు లక్షల టన్నులవరకు ఖనిజం దొరికే అవకాశం ఉంది దీని వెంటనే ప్రారంభించడము సుంచిది ఖనిజం విదేశాలనుండి మనకు అవసరమైన పిసిన్ని, రాగిని, జాలా వాగులు దిగుమతి చేసుకొంటూ యున్నాము. దీనివలన మన విదేశీ నిల్వల ద్రవ్యం వృధాయగుచున్నది. అందువలన ఈ రెండు గనుల ద్వారా వచ్చే రాగి సీసపు ఖనిజంలో కొంత పిసిన్ని మారక ద్రవ్యమును కూడా దాపాడుకొనుటకు వీలుంటుంది

ఈ ప్రాజెక్టుపైన్ ఖనిజాన్ని శుద్ధి చేస్తున్నవుడు బయటికి వస్తున్న ద్రవసారము పీసిన ఖనిజ రేణువులలో ఎలరి ఈ ప్రాజెక్టు అనుకొనియున్న చిప్పిడి వాగులోకి ఒక గొట్టముద్వారా ప్రవేశిస్తున్నది. ఈవాగు, బొల్లాపల్లి, నాయుడుపాలెము, సీతారాంపురము, వెల్లటూరు గ్రామాల ప్రక్కగా ప్రవహిస్తుంది. ఈవాగు ప్రవాహము అనుకొనియున్న అన్ని గ్రామాలవారు, వాగులలోని నీరు మనుషులు పశువులు త్రాగుటకు ఉపయోగిస్తారు. గనులనుండి వస్తున్న ఖనిజ ద్రవసారము ఈ వాగులు కలుయుటవలన, ఈ నీరు త్రాగిన పశువులు ఒక ప్రత్యేక వ్యాధికి గురి అయి, పశువులు రోగము తగిలి, చిటారుగా మిలబడలేని స్థితిలో యుండటం కొంత కాలమునకు చనిపోవడము జరుగుచున్నది. ఈ ప్రాంతాలలో పండే ఎంటలకు కూడా కొంత దెబ్బ తగులుతున్నట్లు కనబడుతున్నది ఏది ఏమైనప్పటికి చారిత్ర ప్రాముఖ్యం గలిగిన ఈ ప్రాజెక్టునుండి వెలువడుతున్న కాలుష్యమును వాగులోకి ప్రవహించనీయకుండా తగిన ఏర్పాట్లుచేసి, దీనిమీద తగినంత పరిశోధన జరిపి నివారణోపాయము కనిపెట్టాలి

ఒక్కసారి ఈ ప్రాజెక్టు, పిల్లలకు పక్క నాగార్జునసాగర్ బలలు ఈ తాలూకాకు వర ప్రసాదాలు. వీటి దోహదములో ఎంతో వెనుకబడియున్న ఈ తాలూకా కేంద్రము కొంత అభివృద్ధి చెందినమాట నిజమే కాని, యింకా ఎంతో అభివృద్ధి చెందవలసియున్నది.

(అయిపోయింది)

—ఎ. వెంకటేశ్వర్లు.

మనసినిమాలు



విలన్‌ను ఎందుకు ప్రేమించరు?

(రు 10 బహుమతిపొందిన రచన

హీరో గారికంటే చాలా మెరుగ్గా అందంగా వున్నా విలన్‌గారిని హీరోయిన్ ఎందుకు ప్రేమించదు?

జి. సూర్యప్రకాశరావు, నిజామాబాద్

"మిమిక్రీ" కళాభివృద్ధికి దోహదం

ఒకప్పుడు కాలక్షేపముగ మిమిక్రీ ఆంధ్ర ప్రదేశములో విరివిగా ఆచరించి పాటుచున్నది దానికొక ప్రయోజనాన్ని ఆపాదించవలసిన తరుణం వచ్చింది. సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను, ఈ నూతన కళా ప్రక్రియలు చేర్చే అవకాశం యున్నది. ఆ విధముగ వివిధ సమస్యలను ప్రకటితం చేస్తే, ఆ ప్రదర్శనలను చూచేవారి ఆలోచనలు తళ్కణం కాకపోయినా, కొంత కాలానికైనా కొత్త పంతులు తొక్కే అవకాశము యుంటుంది

సమాజములోని లోపాలను, వాటిని సరిదిద్దే మార్గాలను చూపించే కళకు సాంఘిక ప్రయోజనము యుంటుంది. సంగీతం, సాహిత్యం, నాటకం, నృత్యం, చిత్ర కళలవంటిది కొంతవరకు యీ సాంఘిక బాధ్యతను నెరవేర్చుచున్నవి. సాంఘిక సమస్యలను ఈ కళలతోపాటు కార్టూన్లు వంటివి సామాన్యులకు అర్థమయ్యేటట్లు చూపించ గలుగతవి. కాగా రచయితలచేత నాటకాలు వ్రాయించుకొన్నట్లుగానే మిమిక్రీ కళాకారులు కూడా తమకు కావలసిన అంశాలను తయారు చేయించి వాటిని ప్రదర్శించుట సహజంగా యుంటుంది.

గ్రామాలకు విస్తరణ

గ్రామాలలోని ప్రజలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని అందచేయవలసిన కళగ మిమిక్రీ రూపొందాలి. తోలుబొమ్మలాట, యక్షగానం వీధి భాగవతం, బుర్రకథ, హరికథ, టూరింగు సినిమాలు, ప్రస్తుతం యీ సాంఘిక బాధ్యతను నెరవేర్చుచున్నవి.

విజయవాడ కేంద్రంగా, నాట కోత్సవాలు, సంగీతోత్సవాలవలెనే, మిమిక్రీ తదితర కళా ప్రదర్శనలు ఏర్పాటుచేస్తే, వాటిలో యువతరానికి అవకాశము లభించుతుంది. తద్వారా వృద్ధతరానికి, యువకులకూ మధ్య సున్నితతరాల అంతరాలు కొంత వరకు తగ్గుతవి.

ప్రసార సాధనాలలో మిమిక్రీ వంటి లలితకళలను పాందుపరుస్తే సాంఘిక ప్రయోజనం ఇతోధికంగా సాధించ కలుగుతాము. బొంబాయిలో లాగే ఇతర నృత్య సంగీత కార్యక్రమాలతో కలిపి మిమిక్రీ ప్రదర్శించే ఏర్పాటు చేస్తే ప్రయోజనం యుంటుంది. అయితే మిమిక్రీ కళాకారుడు మంచి కథకుడుగా కూడా అయి యుండటం మంచిది. మిమిక్రీను ఒక్క లలిత కళగా మనం గుర్తించమా? గుర్తించితే దీని అభివృద్ధికి, ఏమి చేసింది? మిమిక్రీ కళాకారుల ప్రోత్సాహాన్ని సమాజం ఎలాంటి అవకాశాలు కల్పించింది? లలిత కళల అకాడమీవంటి సంస్థలు ఈ విషయములో ఏమి చేస్తున్నది?

— కె. నరసయ్య.

ఎన్నికలు జరపాలి

ఆర్యా, మన రాష్ట్రంలో ప్రస్తుతం రెండు ఆయుర్వేద చట్టములు అమలులో ఉన్నాయి. ఒకటి ఆంధ్ర ప్రాంతమునకు చెందిన 1936. సం. ఆంధ్ర ఆయుర్వేద చట్టము, రెండవది తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్న 1312 ఫసలీ వైద్య చట్టము ఆంధ్ర చట్టమునందలి 3వ సెక్షన్ ప్రకారం ఆయుర్వేద, హోమియోపతి వైద్య విధానములో గల రిజిస్టర్డు వైద్యులచే ఎన్నుకొనబడిన ఆయుర్వేద బోర్డును ప్రభుత్వము ఏర్పాటుచేయవలసి ఉన్నది. కాని, చట్టము అమలులోనికి వచ్చి 22 సంవత్సరములు గడచినను ఆయుర్వేద బోర్డునకు ప్రభుత్వమువారు ఎన్నికలు జరిపి ఉండలేదు.

రెండు చట్టములను రద్దు చేసి, రాష్ట్రమంతటికిని ఒకే సమగ్ర శాసనము చేయవలసిన అవసరమును గురించి, లోగడ గౌ. పి. వి. నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక సమగ్ర శాసనం అసెంబ్లీలో ప్రవేశపెట్టబడినది. దానిని సెలెక్టు కమిటికి పంపటము, శాలోగా మంత్రి వర్గం మారటం జరిగింది. గౌ. రాజమల్లు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మరియొక సమగ్ర ఆయుర్వేద చట్టము ప్రవేశపెట్టబడింది కాని దానికి కూడా కాలదోషము పట్టినది.

ఇటీవల తెనాలిలో జరిగిన వైద్యశాఖ మాత్యుల గౌ. టి. హయగ్రీవాచారి, త్వరలో సమగ్ర ఆయుర్వేద చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టబడునని, తరువాత ఆయుర్వేద బోర్డునకు ఎన్నికలు జరుపబడునని ప్రకటించిరి.

వారు ఎన్నికలకై ఎన్నిసార్లు బోర్డునకు వ్రాసినదని సభలో యిచ్చి ఉండిరి. దాని కొందరు హర్షాల విషయములు వ్రాయబడుతున్నారు.

పిల్లలపల్లి వెంకటరామయ్య, కార్యదర్శి, టౌన్ వైద్య సంఘం, రాజమండ్రి—2.

పెట్టిచాకిరికి మారుపేరా?

[illegible]

లేఖలు

ఆఫీసులో ఎప్పుడు పెండింగు వర్కు తప్పు డైరీ లోటీస్ ఉండదు. జీతం చూస్తే బ్యాంకి గుమాస్తాకి వచ్చిన జీతం హెడ్ గుమాస్తాకి రాదు. వారికి ఉన్న సౌకర్యములు వీరికి లేవు.

వెంకటసత్యప్రసాద్, పి, సత్రం వీధి, గుడివాడ.

విడగొట్టవద్దు

ఆర్యా! ప్రకాశంజిల్లా దర్శి తాలూకాలోని మార్కెళ్ల ఫిర్కాను, తాళ్లూరు ఫిర్కాను తొలగించి మార్కెళ్ల ఫిర్కాను మార్కూరు తాలూకాలోనికి, తాళ్లూరు ఫిర్కాను అద్దంకి తాలూకాలోనికి చేర్చుటను ప్రభుత్వము నిర్ణయించినది. ఇది ఏమాత్రమును సమంజసమురాదు. దర్శి తాలూకాకు హస్తమువంటి మార్కెళ్ల, తాళ్లూరు ఫిర్కాలను తొలగించిన ఎడల ప్రజలు చాల ఇబ్బందులకు గురియగుదురు. మార్కెళ్ల ఫిర్కాకు మార్కూరుకు మధ్య పెద్ద గుండ్లకమ్మనది ఉన్నది. మార్కెళ్ల ఫిర్కావారు మార్కూరు చేరవలసిన వస్తువులు, సరసరావుపేట, చిలకలూరిపేట దాటిపోవలెను.

దర్శి తాలూకాలోనే మా ఫిర్కాలను ఉంచాలని మరీ మరీ కోరుకొంటున్నాము

షేక్ అల్లా బకాష్, గటసాల లక్ష్మీ సత్యనారాయణ, భరీదు రంగారావు, విజి కొండ [illegible] మార్కెళ్ల.

పెద్దమరూర్

ఆర్యా, మహబూబ్‌నగర్ జిల్లాలో చేరిన పెద్దమరూర్ గ్రామం శ్రీశైలం ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నీటి ముంపుకు లోనయి జలసమాధి అవుతున్నది. 1980 వరకు ఎప్పుడు మరొక్కడికో తరలి వెళ్లమని ఎదురుచూస్తూ ఆగ్రామం ఉంది. క్రిష్ణానదికి ఒకటిన్నర మైలు దూరంలో ఉన్న మా గ్రామంలో దాదాపు 2000 సంవత్సరాల నాడు నిర్మించుకొన్న కోట బురుజులు ఆ కట్టడంలో అపూర్వమైన అన్న సంపద, కోట అంజనేయులు, షట్‌మాతృకలు, వీరమల్లెలు, వీరగుల్లలు, నాగదేవతలు, భయంకర మైనదిగా గల విగ్రహాలు తీసుకువెళ్లటానికి గవర్నమెంటువారు చూసి వెళ్లారు. ఇంతవరకు తీసుకువెళ్లలేదు. రాష్ట్ర పురావస్తు శాఖవారు యిదే జిల్లాలో చేరిన యాపలదేవిపాడు గ్రామములో, మా గ్రామంలో రెండు చోట్ల చరిత్రకు సంబంధించిన వస్తువుల కొరకు త్రవ్వకాలు జరిపినారు. పై రెండు స్థలాలు కాక మా గ్రామం ఉత్తర దిశలో పుచ్చకాయలతిప్ప అనునది ఒక టున్నది. అందు పూర్వుల నుండి నేటి వరకు నిధులున్నవని ప్రజలు నమ్ముతున్నారు ఇదేగాక మనుషులకు ఉపయోగపడే మండూరాలు అచే అవుషధాలు ఉన్నవని కూడా నమ్మకమున్నది. సురసరం ప్రతాపరెడ్డిగారి పెద్దలు కాపుర మున్న పుణ్యభూమే నేటి పెద్దమరూర్, ఈ పవిత్ర క్షేత్రాన్ని వీడి మరెక్కడెల్లాలో, దాదాపు 600 కుటుంబాలు నివాసమేర్పరచుకోవాలో యోచించెడి భారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పైన వేస్తూ ముగిస్తాను

ఎ కృష్ణయ్యనాయుడు, పెద్దమరూర్, కొల్లాపూర్ తాలూకా [మహబూబ్‌నగర్].

'లేఖలు' రాసేవారికి మనవి

'లేఖలు' శీర్షికలో ప్రచురణకి రాసేవాళ్లు ఈ క్రింది సూచనలని సహృదయంతో గమనించి వాటిని పాటించాలని మనవి —

★ లేఖలు ఎంత చిన్నవిగా ఉంటే అంత మంచిది

★ రేఖలలో తెలుగులిపి మాత్రమే వాడాలి.

★ లేఖలు రాసేవారికేగాక, పాఠకులకూ మరీ స్పష్టంగా తెలుగులిపిలోనే రాసి ఉండాలి

★ లేఖలు కాగితానికి ఒక పక్కనే రాసి పంపాలి

★ కాగితం మీద లేఖలు రాసి పంపేవారు అది చదివేందుకు, అప్పు కూర్చేందుకు సులభంగా ఉండటాన్ని విషయాన్ని మనసులో ఉంచుకుని మరీ రాయాలి!

సంపాదకుడు.

ఆంధ్రపత్రిక

ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులకు కాంగ్రెస్ మద్దతు: డా చెన్నారెడ్డి హర్షం

హైదరాబాద్, డిశంబరు 28 : ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు ఉప ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థుల బలపరచాలన్న కాంగ్రెసు నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి హర్షం వ్యక్తపరచారు.

ఈ విషయమై కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డితోను, ఎ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ విజయభాస్కర రెడ్డితోను తాను మాట్లాడానని చెబుతూ వారి నిర్ణయం పట్ల తమ హర్షాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

కాంగ్రెసు—కాంగ్రెస్ [ఐ]ం పట్ల వైఖరుల విషయమై ప్రత్యేకంగా తాము యితర విషయాలలో పని పట్టిడిలో ఉన్నామని సమైక్యత వ్యవహారంలో పనిచేయడంలేదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి విసజల పట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షంను తాను దిల్లీలో ఆమెను కలుసుకున్నప్పుడు తెలియజేశామని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రానికి చెందిన కాంగ్రెసు పార్టీ పెంటు సభ్యులను వచ్చి ఇందిరా కాంగ్రెసు అభ్యర్థుల విజయం కోసం కృషి చేయవలసిందిగా కోరామన్నారు.

—:o:—

పార్వతీపురంవద్ద లారీ ప్రమాదం

పార్వతీపురం, డిశంబరు 28 : పార్వతీపురంకు సమీపంలో ఒక లారీ మొన్న తెల్లవారు రుజామున 3 గం. లకు చెట్టును గుద్దుకుని లారీ డ్రైవరు, గేడెంగు వాసి ఒక వ్యక్తి అక్కడిగంటారు వీరితోపాటు ఒక గేదె కూడా మరణించింది.

ఒక వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలాయి., వేరొక వ్యక్తికి ఎక్కువ నొప్పి వచ్చాయి మరి రెండు గేదెలు కూడా తీవ్రంగా గాయాలయ్యాయి.

ఈ లారీ సాలూరుకి చెందినది. బస్సు యిలమంచిలి నుండి పీరుపుట్రం వరకు పాడి గేదెలను తీసుకువెడుతుండగా ఈ ప్రమాదం సంభవించింది.

"డైరెక్షన్ అదిరింది, సీనులో గ్రఫీ పిన్నుగాసుంది - ఇలాగే నటయ్యా సమీక్ష రాసింది?"

మా ఊరి సమస్య

(ఈ క్రింది మాప్పూరి సమస్యలు ఏం పేపరు వారందరికీ ఒక నెలలోజా పాటు ఆంధ్రపత్రిక పంపుతాము. కాబట్టి దీన్ని విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలరు ఈ సమస్య పోస్టు కార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలయును.)

మహేంద్రవాడ కొరత

7000 జనాభా కల మా పూరిలో గ్రామ పంచాయితీ లేదు

పచ్చిళ్ల నాగిరెడ్డి తండ్రి పీరయ్య రెడ్డి, మహేంద్రవాడ. పదవ తరగతి [తూ. గో.]

ఆసుపత్రి లేదు

మా పూరిలో ఆసుపత్రి లేదు. పశువుల ఆసుపత్రి కూడ లేదు.

శీలం లోకిరెడ్డి, నాగుగూడూరు, [illegible] తాలూకా [కడప].

హరిజనుల సమస్య

ఇక్కడ హరిజనులకి మంచినీటి కొరత ఉంది.

[illegible] వారి [illegible], [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible] [illegible]



రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రాలలో!
ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	—	శాంతి థియేటర్
విశాఖపట్నం	—	శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	—	నాజ్ అప్సర
తెనాలి	—	అలంకార్ టాకీస్
ఒంగోలు	—	శ్రీశ్రీనివాస డీలక్స్ థియేటర్
నెల్లూరు	—	థియేటర్ మాధవ్
మచిలీపట్నం	—	రాధికా థియేటర్
ఏలూరు	—	అంబికా పిక్చర్ పాలెస్
భీమవరం	—	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	—	శరత్ టాకీస్
రాజమండ్రి	—	జయశ్రీ టాకీస్
కాకినాడ	—	విజయ టాకీస్
తిరుపతి	—	రాంరాజ్
చిత్తూరు	—	ప్రతాప్
అనంతపురం	—	వెంకటేశ్వర
కర్నూలు	—	రవి
కడప	—	కృష్ణ
కడప	—	రమేష్
బళ్ళారి	—	ముబారక్
ప్రొద్దుటూరు	—	చాంద్
హైదరాబాద్	—	సంగం
హైదరాబాద్	—	సాగర్
హైదరాబాద్	—	కమల్
సికింద్రాబాద్	—	రాజేశ్వరి
సికింద్రాబాద్	—	శ్రీదేవి
వరంగల్	—	లక్ష్మి
ఖమ్మం	—	వినోదా డీలక్స్





విజయవంతమైన
ఆఖరి 4 వ వారం
విజయవాడ ఊర్వశి
70 m.m. A/c లో
హౌస్ ఫుల్ కలెక్షన్లతో
నడుస్తున్న
కొలంబియా పిక్చర్స్ వారి
"మెకన్నాస్ గోల్డ్"
గ్రెగరీపెక్, ఒమర్‌షరీఫ్ మొ॥





హైదరాబాద్, గాంధిభవన్ - 31 డిసెంబరు 1978
సా 6 గంటలకు మా యితర అన్నిగ్రూపులతోబాటు, మా
శ్రీ దేవి గ్రూపు
మొదటి డ్రా వరిశీలించుటకు, పాల్గొనుటకు
యిదే మా ఆహ్వానము



త్వరపడండి!!
కొద్ది సభ్యత్వాలు
మాత్రమే భర్తీ
కావలసి యున్నవి

మీరు చేయవలసినది మొదటి నెల చందా రు. 24/-లను ఆపై ప్రతి నెలా 22 నెలలు రు. 20 వంతున నెల్లించడం మీ మొత్తం పెట్టుబడి పూర్తి పథకమునకు రు 464/-. పథకము కాలపరిమితి 1976 డిసెంబరు నుంచి 50 నెలలు ప్రతి నెల అనగా 1978 డిసెంబరు నుంచి తర్వాతి 48 నెలలు డ్రాలు వుంటాయి. ఇందులో లక్షల రూపాయలు బహుమతులు డ్రా తీయబడగలవు. మీరు ఏయొక బహుమతి గెలవకపోయినప్పటికి మీ పొదుపు డబ్బుతోబాటు రు. 250/-లు స్పెషల్ బోనసు తలిపి, పథకము చివర్న తిరిగి యిప్పబడును

కష్టపడకుండా భాగ్యవంతులు కండి!!
సభ్యులుగా చేరినవారందరికి 16" హ్యాండుబ్యాగు ఉచితం
వివరములకు మా ఏ బ్రాంచినిగాని / ఏజెంటునుగాని సంప్రదించండి! వ్రాయండి

గుజరాత్ సేవింగ్స్

రిజిస్టర్డ్ ఆఫీసు: 5-1-753, బ్యాంక్‌సిటి, కోఠి, న్యూతాజ్‌హోటల్ ఎదుట, హైదరాబాద్-1, (ఏ. పి.) ఫోన్: 57406.
* బ్రాంచీలు. 71 చంద్రలోక్ బిల్డింగ్, 111, సరోజినిదేవిరోడ్, కోఠిమాండల్ ఎదుట, సికింద్రాబాద్-500003.
* కోటవారి బిల్డింగ్, బీసెంట్‌రోడ్, గాంధినగర్, విజయవాడ-3.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

వాలీబాల్ : రాష్ట్ర జూనియర్ జట్టు

హైదరాబాద్, డిశంబరు 28 : కేరళలోని వార్త్ పరూర్ పట్టణ జరిగే జాతీయ జూనియర్ వాలీబాల్ పోటీలలో పాల్గొనడానికి 14 మంది సభ్యులతో రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. ఈ పోటీలు జనవరి 17 నుంచి 21 వరకు జరుగుతాయి. డిశంబరు 31 నుంచి తెనాలిలో ఈ జట్టుకు శిక్షణ యిస్తారు.

జట్టు :

కె. సూర్యనారాయణరాజు [వి. గా], డి. శాంపన్ ఆనంద్‌పాల్ [గుంటూరు] కృష్ణారెడ్డి [గుంటూరు], జి. శేఖర్ స్వరాజ్ ఎన్. జగన్‌కుమార్, వి. ఆంజనేయులు [హైదరాబాద్] మల్లారెడ్డి [వరంగల్], బాలమురళీధర్ [నైజాగ్], కె. వెంకటేశ్వరరావు, ఎం. జగన్మోహనరావు [కృష్ణా]. కరీముల్లా [కడప], డి. కుమార్ [హైదరాబాద్], సుధాకర్‌రెడ్డి [మహబూబ్‌నగర్].

కోచ్ : జి. గోపీచంద్, మేనేజరు పి. సుబ్బారావు.

క్రికెట్; జూనియర్ బ్యాటింగ్ ఆధిక్య

విశాఖపట్టణం, డిశంబరు 28 : 1978—79 సంవత్సరానికి ఆంధ్ర క్రికెటర్గా వాల్తేరు విశ్వవిద్యాలయం కళాశాలకు చెందిన జూనియర్ కిశోర్‌ఫిరియా ఎన్నికయ్యాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అవార్డు కమిటి నిర్ణయాన్ని శ్రీ పి. యస్. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

ఈ సంవత్సరం నెల్లూరు రెండవ రంజీ ట్రాఫీ పోటీలో జూనియర్ కిశోర్ ఆడారు. కేరళ జట్టులో నిజామాబాద్‌లో జరిగిన పోటీలోను, హైదరాబాదు జట్టులో పాలకొల్లులో జరిగిన పోటీ జూనియర్ కిశోర్ ఆడలేదు.

కర్ణాటక జట్టులో ఆదిత్యుడు జూనియర్ కిశోర్ 137 పరుగులు చేశారు. ఆంధ్ర మండలం జట్టులో వెస్ట్ ఇండీస్‌లో ఆడిన పుడు రెండవ యునైటెడ్ స్టేట్స్‌లో 50 పరుగులు సాధించి ఆడుట కాకుండా ఉన్నాడు.

కలకత్తా టెస్టులో విశ్రాంతి దినం

కలకత్తా, డిశంబరు 28 : భారత్ న్యూజిలాండ్ జట్టుల మధ్య ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరుగుతున్న క్రికెట్ టెస్టులో ఆదివారం ఆట విశ్రాంతి దినం. ఇరు జట్టు సభ్యులు ఆ రోజు ఈడెన్ గార్డెన్స్ మైదానంలో క్రికెట్ ఆడుతూ గడిపారు. ఆదివారం ఆట ప్రారంభమయ్యే సమయానికి వర్షం పడుతుండడం వల్ల ఆట ఆలస్యమైంది. ఆ రోజు ఆట ఆడడానికి వీలు కలగలేదు. ఆదివారం ఆట ప్రారంభమయ్యే సమయానికి వర్షం పడుతుండడం వల్ల ఆట ఆలస్యమైంది. ఆ రోజు ఆట ఆడడానికి వీలు కలగలేదు.

హాండ్‌బాల్: ఆంధ్ర జట్టుల ఆధిక్యత

విశాఖపట్నం, డిశంబరు 28 : జడ్చర్ల మండలం హాండ్ బాల్ పోటీ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కర్ణాటకను 8—3 స్కోరు తేడాతో వోడించింది. ఫ్రైం పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు కేరళను 2—1 తేడాతో వోడించింది.

అత్యంత బలమైన శక్తి కోసం—
గట్టిగా నిలిచే శక్తి కోసం—
కొనండి ఒక

ఆంకో
అదనపు శక్తి
బ్యాటరీ

ఈ నాడు ఆటోమొబైల్ బ్యాటరీలకు కావలసిన తీవ్రతర శక్తి అవసరాలను అధిగమించినది ఆంకో. సంవత్సరాల తరబడి సంతరించుకున్న అనుభవం, ఆధునిక సాంకేతిక విజ్ఞాన నిపుణత దీనిని సార్థకపరిచాయి.

ఆంకో బ్యాటరీస్ లి.
బెంగుళూరు.

ఆంకో బ్యాటరీలు బలంగా, ఎక్కువ కాలం నిలుస్తాయి



MAC (B) AM 5-76 Tel

హెచ్చరిక

MAFATLAL GROUP

ఇందుమూలముగా తెలియబరచడమేమనగా, మా క్లయింట్లు, మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్ సమాఖ్యకు చెందిన మఫత్‌లాల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, స్టాండర్డ్ మిల్స్ కంపెనీస్ లిమిటెడ్, మఫత్‌లాల్ ఫైన్ స్పిన్నింగ్ & మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, సూరత్ కాటన్ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మిహిర్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ వారు యీ క్రింద సూచించబడిన రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్ యొక్క ప్రోప్రయటర్లు / రిజిస్టర్డ్ వాడకందారులు అయివున్నారు.

ట్రేడ్ మార్క్ (గ్రూపు చిహ్నం)	నం.	సరుకు	తరగతి
MAFATLAL GROUP	200819	ముక్కల రూపంలోని (టెక్స్‌టైల్స్) బట్టలు	24

ఎంతోమంది అనుమతించబడని వ్యక్తులు మరియు దుకాణదారులు, మా క్లయింటులయొక్క సదరు ట్రేడ్ మార్కును దుకాణపు పేరున్న తమ బోర్డుల మీద, ఇన్‌వాయిస్‌ల మీద, కాగితపు సంచుల మీద, ప్రకటన సరంజామా మీదా ఉపయోగిస్తున్నట్లుగా మా క్లయింట్ల దృష్టికి తేబడినది. వారు తద్వారా చట్టాన్ని ఉల్లంఘించి మా క్లయింట్లు తీసుకోబోయే చర్యలకు బాధ్యులౌతున్నారు.

ఎంతోమంది, మా క్లయింట్ల అధీకృత చిల్లర విక్రేతలు కాని, అనుమతించబడని వ్యక్తులు, మరియు దుకాణదారులు, మా ప్రతినిధులుగా వ్యవహరిస్తూ యితరులు తయారు చేసిన బట్టలను మా క్లయింట్లయొక్క వాటిగా చలామణీ చేస్తున్నారన్న విషయం కూడా మా క్లయింట్ల దృష్టికి తేబడినది.

దుకాణదారులూ, వరకులూ గనక ఆ విధముగా మా క్లయింట్లయొక్క ట్రేడ్ మార్కును ఉపయోగించినా, ఇకముందు ఉపయోగిస్తూన్నా, వారు మా క్లయింట్లు తీసుకోబోయే చట్టబద్ధమైన సివిల్ మరియు/లేక క్రిమినల్ చర్యలకూ, నష్టానికీ, ఖర్చులకూ బాధ్యులై వుంటారని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

ప్రజలకు యిందుమూలముగా మనవి చేయడమేమనగా, మా క్లయంట్లయొక్క బట్టలను, మా క్లయంట్లు నిర్దేశించిన అధీకృత చిల్లర దుకాణాలలో అంటే మెరిసే సెను బోర్డులు గల ఆ దుకాణాలలో కొనవలెననీ కోరుచున్నాము.

మణిలాల్ ఖేర్ అంబాలాల్ అండ్ కంపెనీ,
సొలిసిటర్లు మరియు అడ్వకేట్లు,
51-మహాత్మా గాంధీ రోడ్,
ఫోర్ట్, బొంబాయి-400 001.

everest/TR/MS/216-1

మీకు అతి దగ్గరలో నున్న మఫత్‌లాల్ వారి అధీకృత చిల్లర దుకాణం ఏదో చూసుకోండి.

ఆంధ్రప్రదేశ్: ఫెయిర్ ప్రైజ్ క్లాత్‌స్టోర్స్, అబిడ్‌రోడ్, గ్రామర్‌స్కూలుఎదుట, హైదరాబాదు-1 * ఫెయిర్ ప్రైజ్ కాస్ట్‌స్టోర్సు, 66, మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్-3 * సుధ, మెయిన్‌బజార్, విజయవాడ-1 * లండన్ బ్రదర్స్, బీసెంట్‌రోడ్, గుర్నార్ పేట, విజయవాడ-2 * లండన్ బ్రదర్స్, బ్రాంక్‌రోడ్ నెల్లూరు * బాబు టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్, మచిలీపట్నం * హీరావత్ టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం * చిరంజీవి, మూలాబాగ్, విశాఖపట్నం-2 * వెంకటేశ్ వస్త్రాలయ్, మభాస్ రోడ్, కాకినాడ * శ్రీ కద్రా టెక్స్‌టైల్స్, మెయిన్‌రోడ్, రాజమండ్రి * అన్నపరపు బ్రదర్స్, బోస్‌రోడ్, తెనాలి * రవికళా, మెయిన్‌రోడ్ భీమవరం * లావణ్య, ఏలూరు రోడ్, గుడివాడ * లాల్‌దాత టెక్స్‌టైల్స్, దర్బార్‌రోడ్, చీరాల * ఉపకార్, మెయిన్‌రోడ్, గుంటూరు-1 * గోపి, మభాస్ రోడ్ అనంతపూర్-1 * సాగర్, బజార్ వీధి, చిత్తూరు * లత, నెహ్రూరోడ్ కర్నూలు * శ్రీ ధనలక్ష్మి టెక్స్, బ్రాంక్ రోడ్, ఒంగోలు

నైజాం: శ్రీ లక్ష్మీ చిత్ర; సీడెడ్: (చిత్తూరు మినహా) ద్వారకా ఫిలిమ్స్; చిత్తూరు: విజయ మల్లేశ్వరి కంబైన్స్, తిరుపతి; మైసూరు: ఆరాధన కంబైన్స్, ఒరిస్సా: శ్రీ వెంకటలక్ష్మి పిక్చర్స్; గుంటూరు జిల్లా: శ్రీ రాజరాజేశ్వరి ఫిలిమ్స్, ఒంగోలు (తూ॥ పూర్ణా పిక్చర్స్), నెల్లూరు జిల్లా: శ్రీ కళ్యాణ చక్రవర్తి ఫిలిమ్స్, గుంటూరు (తూ॥ పద్మజా ఫిలిమ్స్, నెల్లూరు)